



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

మంగళవారం 12 ఆగస్టు 2025 పేజీలు 11


### సంవత్సరానికి రూ. లక్ష కోట్లను

# సంక్షేమ పథకాలకు అమలు చేస్తున్నాం

▶▶ రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డులు అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే ▶▶ దేశంలో ఏ రాష్ట్రం అందించని విధంగా రేషన్ కార్డు పై సన్న బియ్యం అందిస్తున్నాం ▶▶ వేగంగా అభివృద్ధి చెందుతున్న పట్టణీకరణకు అనుగుణంగా విద్యుత్ సదుపాయం కల్పిస్తాం ▶▶ రెండు వేల మెగావాట్ల విద్యుత్ డిమాండ్ ఉన్న అంతారు లేకుండా 24 గంటలు సరఫర చేస్తున్నాం ▶▶ అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు ప్రణాళిక చేస్తున్నాం ▶▶ పైన కొత్త రేషన్ కార్డుల పంపిణీ జరిగింది ▶▶ తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ▶▶ మూర్తుజగూడలో మూడు విద్యుత్ ఉప కేంద్రాలకు శంకుస్థావన చేసిన ఉపముఖ్యమంత్రి ▶▶ చేవెళ్లలో ఎకరాల్లో 25 ఎకరాల్లో ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాల ఏర్పాటు చేస్తున్నాం : ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క



మొయినాబాద్ మేజర్ న్యూస్ ఆగస్టు 11)తెలంగాణ రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలకు సంవత్సరానికి రూ. లక్ష కోట్ల రూపాయలను ఖర్చు చేస్తున్నట్లు తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. పట్టణీకరణ అభి వృద్ధిలో బాగంగా ప్రజలకు మెరుగైన విద్యుత్తు అందించాలనే సంకల్పంతో మిగతా 2లో

# చదువుతో పాటు ఆరోగ్యం ఎంతో ముఖ్యం

### అభివృద్ధి గురించి 90 ఎంఎల్, పాన్‌పరాగాళ్లు మాట్లాడితే ఎలా : ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 11) : విద్యార్థులకు చదువుతో పాటు ఆరోగ్యం ఎంతో ముఖ్యమని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. సోమవారం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా ఫరూఖ్ నగర్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠ శాలలో వైద్యారోగ్య శాఖ ఆద్వ ర్యంలో ఏర్పాటు చేసిన కార్య క్రమంలో విద్యార్థులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. మిగతా 2లో

### తాండూరు సెగ్మెంట్‌లో

## జోరు హెూరుగా కురుస్తున్న వర్షం

▶▶ నీటిలో మునిగిపోయిన కొన్ని కాలనీలు, దెబ్బ తిన్న రోడ్లు
▶▶ పలు రకాల పంటలకు తీవ్ర నష్టం
▶▶ కన్నెత్తి చూడని నేతలు,అధికార యంత్రాంగం



తాండూరు మేజర్ న్యూస్ :(ఆగస్టు 11) వికారాబాద్ జిల్లా తాండూరు టౌన్ తోపాటు నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలలో సోమవారం నాడు ఏడతేరిపి లేకుండా జోరు హెూరుగా వర్షం దంచి కొట్టింది.రెండు మూడు రోజులుగా బాగానే వానలు పడుతున్న,నిన్న జోరుగా వర్షం కురువడంతో ఎక్కడ చూసిన రోడ్లు దెబ్బ తినడం,కొన్ని కాలనీలు మిగతా 3లో

### సివిల్స్ చేయాలనుకునే

## విద్యార్థులకు కలెక్టర్ మార్గనిర్దేశం

▶▶ మెయిల్ ద్వారా ఎప్పుడైనా సలహా ▶▶ కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (ఆగస్టు 11): సివిల్ సర్వీసెస్‌లో కెరీర్ సాధించాలనుకునే విద్యార్థులకు అవసరమైన మార్గనిర్దేశం, పాఠ్యసామగ్రి అందించడమే కాకుండా ఎప్పుడైనా మీకు కావలసిన సలహా, సూచనలు ఇవ్వడానికి సిద్ధంగా ఉంటానని జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి తెలిపారు. మిగతా 3లో

## చిన్నారులకు ఆల్బెండజోల్ మాత్రలు తప్పనిసరి

### -కొత్త గడి రెసిడెన్షియల్ స్కూల్లో జాతీయను

### పురుగుల దినోత్సవ కార్యక్రమం - పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



వికారాబాద్‌జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఆగస్టు 11)ః 1 నుండి 19 సంవత్సరాలలోపు వారందరూ ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. మిగతా 3లో

# చదువుతో పాటు ఆరోగ్యం ఎంతో ముఖ్యం



**మొదటిపేజీ తరువాయి...** ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ నులిపురుగులతో ఒక్కోసారి ప్రాణాంతకమైన వ్యాదులు కూడా వచ్చే అవకాశం ఉందన్నారు. పిల్లలు 19 సంవత్సరాల వయస్సు వచ్చే వరకు పొట్టలో పెరిగే పురుగులతో బాదపడుతూ ఉంటారన్నారు. వీటిని అరికట్టేందుకు వైద్య ఆరోగ్య శాఖ ప్రతి సంవత్సరం నులిపురుగుల నివారణ కార్యక్రమం ద్వారా పిల్లలకు మాత్రలను అందిస్తుందన్నారు.

అభివృద్ధి గురించి వారు కూడా మాట్లాడితే ఎలా...

నియోజకవర్గ అభివృద్ధి గురించి 90 ఎమ్ఎల్, పాన్ పరాగాళ్ళు మాట్లాడితే ఎలా.. వాస్తవాలు తెలుసుకుని నాతో మాట్లాడితే సమాదానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నానని ఎమ్మెల్యే హాట్ కాంమెంట్స్ చేశారు. ఏది పడితే అది మీడియా ముందు మాట్లాడటం వారి అవివేకమన్నారు. పదేళ్ళు అధికారంలో ఉండి కూడా ప్రభుత్వ హైస్కూల్‌ను పట్టించుకోలేదన్నారు. ఫరూఖ్‌నగర్ పాఠశాలలో అభివృద్ధి కోసంఎవరు ఏం చేశారో, చేస్తున్నారో ప్రజలకు తెలుసన్నారు. కొందరు గొప్ప మాటలు చెప్పి పూట గడుపుకుంటారని, నేడు హైస్కూల్ ఈ దుస్థితిలో ఉండటానికి కారణం ఎవరని ప్రశ్నించారు. మీడియా ముందు సరైన చర్చ పెడితే తాను సమాదానం చెబుతానని చిల్లర గాళ్ల మాటలకు బదులివ్వనన్నారు. ఇప్పటికే పాఠశాల అభివృద్ధి కోసం రెండు కోట్ల రూపాయలను కేటాయించామని తెలిపారు. ఉచిత సలహాలు ఇచ్చేదాని కన్నా రోజు కళ్ల ముందు కనిపించే పాఠశాల కోసం ఏదైనా చేయాలనే తపన వారికి రాకపోవడం సిగ్గుచేటన్నారు. ఫరూఖ్‌నగర్ ఉన్నత పాఠశాల దుస్థితిని ఉపాధ్యాయులు తన దృష్టికి తీసుకువస్తే తన వంతు సహాయం చేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి డీఎంహెచ్‌వో డాక్టర్ విజయలక్ష్మి, హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాసులు, హెల్త్ సూపర్‌వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశాలు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## సంవత్సరానికి రూ. లక్ష కోట్లను

# సంక్షేమ పథకాలకు అమలు చేస్తున్నాం





**మొదటిపేజీ తరువాయి...** విద్యుత్ ఉప కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని.. రాష్ట్ర వ్యాప్తంగా 2 వేల మెగా వాట్ల విద్యుత్ వినియోగానికి డిమాండ్ ఉన్న ఎక్కడ అంతరాయం లేకుండా 24 గంటల విద్యుత్ ను సరఫరా చేస్తున్నట్లు భట్టివిక్రమార్క తెలిపారు. నగర శివారు మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని మూర్తుజగూడలో ఏర్పాటు చేస్తున్న 33కేవీ విద్యుత్ ఉప కేంద్రానికి ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే కాలే యాదయ్య, తెలంగాణ సీఎండీ ముషారఫ్ అలీ కలిసి సోమవారం శంకుస్థావన చేసి అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డులు అందించారు ఈ సందర్భంగా చిలుకూరు . బాకారం, నాగిరెడ్డిగూడ నవపేట్ శంకర్పల్లి మండలం కొండకల్ గ్రామాల్లో ఏర్పాటు చేయబోయే ఉప కేంద్రాలకు సైతం ఇక్కడే వారు శంకుస్థాపన చేశారు. వీటికి రూ. 20 కోట్ల రూపాయలు మంజూరయ్యాయి. అదే విధంగా మం డలంలోని వివిద గ్రామాలకు మంజూరైన 80 25 కేవీ ట్రాన్స్ ఫార్మర్లను రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో భట్టి విక్రమార్క మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న పట్టణీకరణ అభివృద్ధిలో బాగంగా విద్యుత్ వినియోగానికి ఉన్న డిమాండకు తగ్గట్లు ప్రజలకు విద్యుత్తు సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 2 వేల మెగా వాట్ల విద్యుత్ వినియోగ డిమాండ్ ఉన్నప్పటికినీ అంతరాయం లేకుండా 24 గంటల విద్యుత్తు సరఫరా చేస్తున్నట్లు చెప్పాడు. థర్మల్ కేంద్రాల ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేస్తే కాలుష్యపరమైన సమస్యలు వస్తాయని గుర్తించి గ్రీన్ ఎనర్జి. గ్రీన్ సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు. రాబోయే కాలంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని చెప్పారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టి ఏర్పాటు చేసే పరిశ్రమలకు గ్రీన్ఎనర్జీ అనేక స్కీం ద్వారా గ్రీన్పవర్ అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. తెలం గాణలోని అన్ని శాఖలకు చెందిన వినియోగానికి లేని ప్రభుత్వ భూములు అన్నకాంతం కాకుండా సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు చొరవ తీసుకుంటున్నట్లు తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా పేదలకు సన్నబియ్యం అందిస్తున్న మనత కాం గ్రెస్ ప్రభుత్వానిదని పేర్కొన్నారు. తెలంగాణలో నాలుగు లక్షల యాబై వేల ఇందిరమ్మ ఇళ్లనురూ. 22 వేల 500 కోట్లతో నిర్మిస్తున్నట్లు చెప్పాడు. రైతులకు 21 వేల కోట్ల రుణమాఫి చేసినట్లు, 9 వేల కోట్ల రూపాయలను రైతు భరోసా కింద రైతుల ఖాతాలోని వేయడం జరిగిందన్నారు. 25 ఎకరాల స్థలంలో ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నట్లు గుర్తు చేశారు. రంగారెడ్డి జిల్లాలో నూతనంగా 31.005 వేల రేషన్ కార్డులను జారీ చేసినట్లు తెలిపారు. అదే విధంగా కొత్తగా కుటుంబ సభ్యులను చేర్చిన సంఖ్య 19.2.444 అని చెప్పారు. జిల్లాలో మొత్తం 5.78.558 కార్డులు ఉన్నాయని, 19.51.057 లబ్దిదారులకు 14,900 మెట్రిక్ టన్నుల సన్న బియ్యాన్ని రూ. 61 కోట్ల 17 లక్షల ఖర్చుతో అందిస్తున్నట్లు పేర్కోన్నారు. ఈ సందర్భంగా లబ్దిదారులకు భట్టి విక్రమార్క నూతన రేషన్ కార్డులను అందజేశారు.

**132 కేవీ ఉప కేంద్రాన్ని ఏర్పాటు చేయండి: ఎమ్మెల్యే కాలే యాదయ్**

మొయినాబాద్ మండల్ మున్సిపాలిటీ గ్రామాల. ప్రజల అవసరాలు, విద్యుత్ వినియోగం దృశ్య మొయినాబాద్లో 132 కేవీ సామర్థ్యం కలిగిన మరో విద్యుత్ ఉవ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య భట్టి విక్రమార్కును కోరాడు. దీనికి దాదాపు రూ. 200 కోట్ల ఖర్చు అవుతుందని నిధులు విడుదల చేయాలని కోరాడు. ఈ కేంద్రానికి మున్సిపల్ పరిధిలోని అజీజా నగర్ రెవెన్యూలోని 5 ఎకరాల ప్రభుత్వ భూమి కూడా అందుబాటులో ఉందని చెప్పగా వెంటనే స్పందించిన భట్టివిక్రమార్క ఖచ్చితంగా అజీజ్ నగర్ 132 కేవీ ఉపకేంద్రం ఏర్పాటుకు సంబందించి పూర్తి వివరాలు సేకరించి ప్రణాళిక రూపొందించి తనకు అందించాలని సభపై ఉన్న సీఎండీ ముసారఫ్ అలీని ఆదేశించారు . మళ్లీ ఈ ఉప కేంద్రం ఏర్పాటు ప్రారంభోత్సవానికి రావడం జరుగుతుందని భట్టి విక్రమార్క హామినిచ్చారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, విద్యుత్ శాఖ డైరెక్టర్లు చక్రపాణి, వేణుగోపాల్, శివాజీ, డీఈ రమేష్ చంద్ర, ఏడీ మేడి రమేష్ శివాజీ, అంజయ్య, ఆర్డీవో చంద్రకళ, గ్రంథాలయ చైర్మన్ మధుసూదన్రెడ్డి, తహసీల్దార్ గౌతమ్కుమార్, మున్సిపల్ చైర్మన్ మొయిజుద్దీన్ మండల విద్యుత్ అదికారి హుముయ్, చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ పామెన భీంభరత్ టి పి సి సి సభ్యులు షాబాద్ దర్శన్ పార్టీ అధ్యక్షుడు తమ్మలి మానయ్య

## చౌదరి గూడెం ఆర్యసమాజంలో 2వ రోజు యజుర్వేద పారాయణ యజ్ఞం

**- ఉమ్మడి రాష్ట్ర ఆర్యసమాజ్ ప్రాధా న్ విఠల్ ఆర్య**





జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( ఆగస్టు:11): చౌదరి గూడెం లో 2 వ రోజు యజుర్వేద పారాయణ యజ్ఞం ఎంతో హోట్ట హసంగా 6 జంటాలతో యజ్ఞం నిర్వహించారు అని మచ్చ సుధాకర్ రావు ప్రాధా న్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ఆర్యసమాజ్ ప్రాధా న్ విఠల్ రావు మాట్లాడుతూ చౌదరి గూడెం లో 46 సంవత్సరాల నుండి ప్రతి శ్రావణ మాసంలో పెద్ద ఎత్తున యజుర్వేద పారాయణ యజ్ఞం జరుగుతాయని ఆయన తెలిపారు. రేపు మంగళవారం నాడు పూర్ణాహుతి కార్యక్రమం ను విజయవంతం చేయాలని ఆయన కోరారు. అనంతరం మచ్చ సుధాకర్ రావు మాట్లాడుతూ ఈ కార్యక్రమం యజ్ఞ బ్రమ్మాలు అరవింద్ శాస్త్రి, శ్రీమతి వాసుధ శాస్త్రి గార్ల ఆధ్వర్యంలో జరుగుతుందని ఆయన తెలిపారు. రేపు మంగళవారం నాడు ఘనంగా పూర్ణాహుతి కార్యక్రమం లో ప్రజాప్రతినిధులు, పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొంటారని మచ్చ సుధాకర్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోనేరు శ్రీనివాస్ మంత్రి, కోనేరు నర్సింగ్ రావు గౌరవ అధ్యక్షులు, గంగ బస్వరాజ్, పు ్ర చిన్నయ్య, సంకోజీ మురళి, వర్కాలా శివరాజ్, పోగుల స్వామి, నల్ల బుగ్గయ్య, మధునాల యాదయ్య, పూ ్రా వేణు, పెంటయ్య, ఇంజమురి ప్రభు, తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ తుర్కయంజాల్ నూతన కార్యవర్గం నియామకం





తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( ఆగస్టు 11) :రాబోయే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలని బీజేపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు బోసుపల్లి ప్రతాప్ అన్నారు.సోమవారం మున్సిపల్ పరిధిలోని పార్టీ కార్యాలయంలో అధ్యక్షుడు నరసింహ రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ నూతన కార్యావర్గాన్ని ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమానికి బోసుపల్లి ప్రతాప్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్నామని అన్నారు.కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఇంటి ఇంటికి తిరిగి అవగాహన కల్పించాలని సూచించారు.మున్సిపాలిటీ ఉపాధ్యక్షులుగా నాగరాజు, సురేష్ సాగర్, దాసు, కృష్ణ, ప్రధాన కార్యదర్శిలుగా నందగిరి సురేష్ గౌడ్, రవీందర్ రెడ్డి, కార్యదర్శిలుగా సువర్ణ, ఝాన్సీ, శివారెడ్డి, జ్ఞానేశ్వర్ చారి, కోశాధికారి గా నరేందర్ గౌడ్ నియమితులయ్యారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కొత్త రామ్ రెడ్డి, బచ్చిగళ్ళ రమేష్, నోముల కార్తీక్ గౌడ్, కోంద్రు పురుషోత్తం, కందాల బల్దేవ్ రెడ్డి, కరాడి శ్రీలత అనిల్ కుమార్, బండారి రణధీర్ రెడ్డి, పలుస శ్రవణ్ గౌడ్, నక్క రవీందర్, మాడుగుల బాలకృష్ణ, విశాల్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులకు ఆల్బెండజోల్ మాత్రలు తప్పనిసరి

**మొదటిపేజీ తరువాయి...** సోమవారము పట్టణంలోని కొత్త గడి రెసిడెన్షియల్ స్కూల్ నందు జిల్లా ఆరోగ్య వైద్య అధికారి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ నులిపురుగుల దినోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఒకటి నుండి 19 సంవత్సరాల లోపు పిల్లలందరూ ఆల్బెండజోల్ మాత్రలు ఆరోగ్య సిబ్బంది పర్యవేక్షణలో వేసుకోవాలని ,జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం (నేషనల్ డి వార్మింగ్ డే) ను పురస్కరించుకొని పట్టణంలోని కొత్త గడి రెసిడెన్షియల్ పాఠశాల,కళాశాలలో చేపట్టిన ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ కార్యక్రమం లో కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ (నేషనల్ డి వార్మింగ్ డే) కార్యక్రమానికి చాల ప్రాదాన్యాత ఉందని, నులిపురుగుల కారణంగా పిల్లల ఎదుగుదలలో ఎన్నో సమస్యలు తలెత్తుతాయన్నారు. నులిపురుగుల నివారణ కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి సంవత్సరం ఆగస్టు 11వ తేదీన ( నేషనల్ డి వార్మింగ్ డే) ను చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఒక సంవత్సరం వయసు నుండి 19 సం. వయస్సు వారందరికీ నులిపురుగుల నివారణ కోసం ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. వైద్యులు ఆరోగ్య సిబ్బంది పర్యవేక్షణలో జిల్లాలోని అన్ని ప్రభుత్వ ,ప్రైవేటు విద్యాసంస్థలు అంగన్వాడి కేంద్రాలలో ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. అంగన్వాడి కేంద్రాలలో ఒకటి నుండి 2 సంవత్సరాల లోపు పిల్లలకు సగం మాత్రను చూర్ణం చేసి నీటిలో గాని పాలలో గాని కలిపి మాత్రలు వేసుకునేలా ఏర్పాటు చేసినట్లు తెలిపారు మూడు సంవత్సరాల




వారికి ఒక మాత్ర చూర్ణం చేసి నీటిలో కలిపి ఇచ్చేలా ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఒకటి నుండి 19 సంవత్సరాలలోపు పిల్లలందరూ వైద్యుల పర్యవేక్షణలోనే ఈరోజు మాత్రలు వేయనునట్లు తెలిపారు. నులిపురుల వల్ల అనేక రకాల ఆరోగ్య సమస్యలు తలెత్తాయని వాటి నివారణ కోసం తప్పనిసరిగా ఈ మాత్రలు వేసుకోవాలని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు. నులిపురుగుల సమస్య కారణంగా ఆహారం ఎంత తీసుకున్నప్పటికీ బరువు పెరగకపోవడం, బలంగా లేకపోవడం లాంటి సమస్యలు వస్తాయని, ,ఈ సమస్యల నివారణ కు పరిశుభ్రత చర్యలు పాటించడం, సరైన పౌష్టికాహారం తీసుకోవడం, అన్నం తినే ముందు కాళ్లు చేతులు, శుభ్రంగా కడుక్కోవడం లాంటివి చర్యలు చేపట్టాలన్నారు. నులిపురుగుల నివారణను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందన్నారు. ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవడం ద్వారా నులి పురుగులను నివారించవచ్చు అన్నారు. ఆల్బెండజోల్ మాత్రలు వైద్యులు వైద్య సిబ్బంది పర్యవేక్షణలో మాత్రమే వేసుకోవాలని, ఇంటికి తీసుకెళ్తాం అని అనకుండా వైద్యుల పర్యవేక్షణలో వేసుకోవడం మంచిదన్నారు. ఈరోజు తప్పిపోయిన పిల్లలకు రేపటినుండి 19వ తేదీ వరకు అంగన్వాడి వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ఇంటింటికి తిరిగి ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమం చేపట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు. అంగన్వాడీ సిబ్బంది వైద్య ఆరోగ్య సిబ్బంది ఇచ్చే మాత్రలను ప్రతి ఒక్కరు వేసుకొని ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. కలెక్టర్ గారి చేతుల మీదుగా కొంతమంది విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేశారు. ఈ సవంత్సరం పదవ తరగతి విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం వంట గదిని పరిశీలించి బియ్యము నాణ్యతను పరిశీలించారు. మెనూ ప్రాకారమ భోజనం ఉండాలని, పరిశుభ్రత పాటించాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారిణి లలితా దేవి, శిశు సంక్షేమ అధికారిని కృష్ణవేణి, డాక్టర్ పవిత్ర, రెసిడెన్షియల్ వైస్ ప్రిన్సిపాల్ మంజుల, ప్రోగ్రాం అధికారులు, ఉపాధ్యాయులు,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సివిల్స్ చేయాలనుకునే విద్యార్థులకు కలెక్టర్ మార్గనిర్దేశం

**మొదటిపేజీ తరువాయి...** ఇందుకోసం తన ఇ-మెయిల్ ఐడీని విద్యార్థులకు అందజేశారు.కీసర,అంకిరెడ్డిపల్లిలో ఉప్పల్, కుత్బుల్లాపూర్ పరిధిలోని మహాత్మ జ్యోతిబా పూలే తెలంగాణ బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, జూనియర్ కాలేజీని ఆకస్మికంగా పరిశీలించారు. కలెక్టర్ రాగానే విద్యార్థులు గౌరవ వందనంతో స్వాగతం పలికారు.ఈ సందర్భంగా కలెక్టర్ ప్రిన్సిపల్ రాజమణిని పాఠశాల, కళాశాల విద్యార్థుల సంఖ్య, భవనం అద్దె, సౌకర్యాల గురించి ప్రశ్నించారు. ప్రిన్సిపల్ అద్దె పెంచమని యజమాని అడుగుతున్నారని, తాగునీరు తక్కువగా ఉందని, బోరు అవసరమని, కొన్ని చిన్న మరమ్మత్తులు ఉన్నాయని తెలిపారు. కలెక్టర్ అవసరమైన ఎస్టిమేట్లు పంపాలని సూచించారు.ఎంఈసీ సెకండ్ ఇయర్ విద్యార్థులతో కలెక్టర్ గణితం, కామర్స్, ఎకనామిక్స్‌పై పాఠాలు బోధించారు. స్టాక్ మార్కెట్, బ్యాంకింగ్, షేర్స్, టెక్నికల్ అనాలసిస్, ఫండమెంటల్ అనాలసిస్ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. మీరు శ్రద్ధగా చదివితే భవిష్యత్తులో ఉద్యోగం గాని, వ్యాపారం గాని చేయడానికి అవసరమైన సహాయాన్ని అందిస్తానని హామీ ఇచ్చారు.అలాగే విద్యార్థుల ఆశయాలను అడిగి తెలుసుకుని, వ్యక్తిత్వ వికాసంపై సూచనలు చేశారు. భవిష్యత్తులో ఇంటర్వ్యూలకు వెళితే సబ్జెక్టుపై పూర్తి పరిజ్ఞానం కలిగి ఉండాలని సూచించారు.క్యాంటీన్ మెనూ ప్రకారం అల్పాహారం, భోజనం, విందు, స్నాక్స్ అందుతున్నాయా అని పరిశీలించారు.



**వంటలు రుచిగా చేస్తున్నారా.. అని పరిశీలన చేస్తున్న దృశ్యం**

స్టోర్‌లోని వంటసామాగ్రి గడువు తేదీలను పరిశీలించి, ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని ఆదేశించారు.ఈ పర్యటనలో కీసర మండల తహసీల్దార్ అశోక్, ప్రిన్సిపల్ రాజమణి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## తాండూరు సెగ్మెంట్‌లో
# జోరు హెూరుగా కురుస్తున్న వర్షం

**మొదటిపేజీ తరువాయి...**
నీటిలో మునిగిపోవడం తోపాటు కంది,పెసర,మినుములు,పత్తి పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. బషీరాబాద్ మండలంలోని జీవంగి గ్రామంలోని దళిత వాడ పూర్తిగా నీటిలో మునిగిపోయింది.కాలనీ పూర్తిగా నీటిలోకి వెళ్లడంతో స్థానికులు లబోదిబో అంటున్నారు. తాండూరులోని చిలుక వాగు కాల్వ పక్క లో ఉన్న కాలనీల పరిస్థితి ఘోరంగా తయారైంది. తాండూరు మండలం బెల్కటూరు గ్రామం దగ్గరలోని వాగు పెద్ద ఎత్తున ప్రవహించడంతో రాక పోకలకు బ్రేక్ పడింది.తాండూరు నుండి హైదరాబాద్ వైపు వెళ్లే ప్రధాన రోడ్డు అస్త వ్యస్తంగా మారింది. పెద్దేముల్, యాలల. తాం దూరు, బషీరాబాద్ మండలాల్లో వందలాది ఎకరాల్లో పలు రకాల పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి అనేక ప్రాంతాలలో పరిస్థితి ఘోరంగా ఉన్న పాలకులు. అధికార యంత్రాంగం కన్నెత్తి చూడక పోవడంతో సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

# ఉప్పల్‌లో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం

- పిల్లలకు అల్బెండజోల్ మాత్రల పంపిణీ

ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రారంభం




విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలు వేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మా రెడ్డి,డిఎం హెచ్వో డా. ఉమా గౌరీ

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఆగస్టు,11):**

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉప్పల్ నియోజకవర్గ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి, జిల్లా వైద్య-ఆరోగ్య శాఖా అధికారిణి డా. సీ. ఉమా గౌరి కలిసి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ఉప్పల్‌లో పిల్లలకు అల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేసి జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ-2025 కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, ఒకటి నుండి 19 ఏళ్ల వయసు గల పిల్లల్లో నులిపురుగుల నిర్మూలన చాలా ముఖ్యం అని, ఈ కార్యక్రమాన్ని ప్రతి ఏటా నిర్వహించి అవగాహన కల్పిస్తామని తెలిపారు.వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్. సీ. ఉమా గౌరి మాట్లాడుతూ, వ్యక్తిగత పరిశుభ్రత లోపం, కలుషితమై న ఆహారం తీసుకోవడం వంటివి పిల్లల్లో వార్మ్ ఇన్ఫెక్షన్‌కి కారణమవుతాయని, అందుకే ప్రతి సంవత్సరం ఈ మాత్రలను పిల్లలు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. అనంతరం పిల్లలకు మాత్రలు అందజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ జిల్లా వైద్య-ఆరోగ్య శాఖ అధికారి (కీసర డివిజన్) డా. సత్యవతి, జిల్లా ఇమ్మ్యునైజేషన్ అధికారి డా. కౌశిక్, పీహెచ్‌సీ ఉప్పల్ వైద్యాధికారి డా. శౌశీల్య, వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు, పోలీసులు పాల్గొన్నారు.

## పరిగి-లక్నాపుర్ రహదారి విస్తరణలో కల్వర్టుల నిర్మాణానికి
# భూమి పూజ చేసిన పరిగి ఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డి...

**పరిగి రూరల్, మేజర్ న్యూస్(ఆగస్టు 11):**
పరిగి,లక్నాపుర్ రహదారి విస్తరణలో భాగంగా కల్వర్టుల, నిర్మాణ పనులకు పరిగి ఎమ్మెల్యే,డి.సి.సి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి.ఆర్ఆర్ మాట్లాడుతూ..., గతంలో మంత్రులు సీతక్క, తుమ్మల నాగేశ్వరరావు ద్వారా రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన జరిగినట్లు గుర్తుచేశారు.పరిగి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే దిశగా కృషి చేస్తున్నానని,ప్రతి గ్రామానికి రోడ్డు సౌకర్యం అందించేందుకు కట్టుబడి ఉన్నానని తెలిపారు.రోడ్డు నిర్మాణం పూర్తయితే దాదాపు 15 నుంచి 20 గ్రామాల ప్రజలకు మేలు కలుగుతుందని, ముఖ్యంగా రోడ్డు మార్గంలో సంక్షేమ హాస్టళ్లు,కాలేజీల్లో చదువుతున్న విద్యార్థుల ప్రయాణ సమస్యలు తొలగిపోతాయని చెప్పారు.ఇదే మార్గంలో రూ.200 కోట్ల వ్యయంతో నిర్మించబడుతున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్ కు మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా శంకుస్థాపన జరిగినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్య కర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# చీర..సారె పెట్టి... ఇందిరమ్మ ఇంటిని అందించిన వీర్లపల్లి శంకర్





- షాద్‌నగర్‌లో మొదటి ఇందిరమ్మ ఇళ్ళు పూర్తి
- పదివేలకు పైగా ఇందిరమ్మ ఇండ్లను అందిస్తాం
- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 11): నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేసి వారికి కాంగ్రెస్‌ప్రభుత్వం గూడును కల్పిస్తుండగా మరో అడుగు ముందుకేసి ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం సందర్భంగా షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కుటుంబ సభ్యులుకు చీర..సారెను పెట్టి ఆదరించారు. సోమవారం ఫరూఖ్‌నగర్ మండలం హాజిపల్లి గ్రామంలో నియోజకవర్గంలోనే మొదటి ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామానికి చెందిన లబ్ధిదారులు స్వరూప మూడు నెలల్లోనే ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేసింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్వయంగా గృహాన్ని ప్రారంభించి పూజలో పాల్గొనడంతో పాటుగా ఆ కుటుంబ సభ్యులకు చీర సారెను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మీడియాతో మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు వస్తుందన్నారు. ఇప్పటికే ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన వారు త్వరగా ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకుని ప్రభుత్వం అందించే బిల్లులను తీసుకోవాలన్నారు. గతంలో నాయకులు దళితుల భూములను సైతం లాక్కుని వారికి ఇండ్లు లేకుండా చేశారన్నారు. పదేళ్ల దోపిడీకి గురైన తెలంగాణలో కూడు, గూడు, ఉపాధి లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతుందన్నారు. ఇందులో భాగంగానే సన్నబియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇండ్ల రూపకల్పన చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 4 లక్షల 5 వేల ఇందిరమ్మ గృహాలు నిర్మాణం జరు గుతున్నా యన్నారు. ముందుగా షాద్‌నగర్ నియోజక వర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని రానున్న రోజుల్లో నియోజకవర్గంలో 10 వేలకు పైగా ఇందిరమ్మ గృహాల నిర్మాణం చేపడతామన్నారు. ఇందిరమ్మ పేరు తెలియని గ్రామం ఏదీ లేదని అందుకే పేదలకు నీడనిచ్చే ఈ పథకానికి ఇందిరమ్మ పేరు పెట్టామన్నారు. ప్రభుత్వం పేదల కోసం నిరంతర నూతన పథకాల ద్వారా ముందుకు పోతూ ఉంటే కొంతమంది ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తుంటారని వారి మాయమాటలను నమ్మవద్దన్నారు. వారి మాటలు నమ్మి పది సంవత్సరాలు మోసపోయారని పదేళ్ల గత పాలనలో పేదలకు ఇండ్లు సహితం ఇవ్వకుండా నిర్లక్ష్యం చేశారన్నారు. గ్రామంలో ఏ సమస్య ఉన్నా చిన్న కాగితంపై రాసి ఇవ్వాలని వెంటనే ఆ సమస్య తీరిపోతుందన్నారు.

అభివృద్ధిలో మీడియా పాత్ర గొప్పది ...

కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలలో మీడియా ప్రధాన పాత్ర పోషిస్తుందన్నారు. ప్రభుత్వం చేస్తున్న మంచి కార్యక్రమాలు నిత్యం ప్రజలకు చేరవేస్తూనే లోటుపాట్లను ఎత్తిచూపుతూ దిశా నిర్దేశం చేయడంలో షాద్‌నగర్ మీడియా ముందుంటుందన్నారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల్లో మీడియా భాగస్వామ్యం ఉండాలన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియా ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో బన్సీలాల్, గృహనిర్మాణ శాఖ అధికారులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ మహ్మద్‌అలీఖాన్ బాబర్, మండల పార్టీ అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్ రెడ్డి, నాయకులు కృష్ణారెడ్డి, షాద్‌నగర్ పట్టణ అధ్యక్షులు కొంకళ్ల చెన్నయ్య, దర్శన్ , బాల్‌రాజ్‌గౌడ్, ఆగిరి రవికుమార్ గుప్తా, శ్రీనివాస్, సత్తయ్య , అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం పనులను త్వరగా ప్రారంభించండి

## - ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్





కొందుర్గు, మేజర్ న్యూస్(ఆగస్టు11): మండల కేంద్రం శివారులో నిర్మాణం చేయనున్న ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం పనులను త్వరగా ప్రారంభించాలని అధికారులకు షాద్‌నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మెన్ వీర్లపల్లి శంకర్ సూచించారు. మండల కేంద్రం శివారులో నిర్మాణం చేయనున్న ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణ స్థలాన్ని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సోమవారం అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్రంలోనే ప్రప్రథమంగా కొందుర్గు మండల కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు శంకుస్థాపన చేశారని, పాఠశాల నిర్మాణంతో విద్యార్థులకు అన్ని వసతులు అందుబాటులో ఉంటాయని అన్నారు. అంతకు ముందు తహశీల్దార్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయంలో సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది కొరతను తీర్చాలని అక్కడి నుంచే జిల్లా కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడారు. రైతుల సమస్యలను వెంటనే తీర్చాలని, కొత్త రేషన్ కార్డులు, కొత్త రేషన్ కార్డుల్లో మార్పులు, చేర్పులు చేయాలని అధికారులకు సూచించారు. మండల పరిధిలోని వివిధ గ్రామాల నుంచి పనులపై తహశీల్దార్ కార్యాలయానికి వచ్చే వారి సమస్యలను ఓపికతో విని, వెంటనే పరిష్కరించాలని అన్నారు. రాష్ట్రంలో తమ ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధి కోసం పలు సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందని, నిరుపేదల సొంతింటి కల నిజం చేసేందుకు గాను, ఇందిరమ్మ గృహాలను మంజూరు చేయడం జరిగిందని అన్నారు. అయా కార్యక్రమాల్లో షాద్‌నగర్ ఆర్డివో సరిత, తహశీల్దార్ రమేష్ కుమార్, ఇంఛార్జి ఎంఈవో గాయత్రిదేవి, షాద్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్ చైర్మెన్ బాబర్ ఖాన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎ కృష్ణారెడ్డి, నాయకులు కె రాములు గౌడ్, బి నరేందర్, జితేందర్ రెడ్డి, బి మల్లేష్ గౌడ్, జహంగీర్, చేవెళ్ల కృష్ణయ్య, జిబి కృష్ణ, మాణయ్య, ఆర్ కృష్ణారెడ్డి, ఇబ్రహీం, బస్వం, చెన్నయ్య, టి గోపాల్, నర్సింలు, శ్రీనివాస్‌రెడ్డి, వేణుగోపాల్, సర్వేయర్ అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఘాతంతో గేదె మృతి



కొందుర్గు, మేజర్ న్యూస్(ఆగస్టు11): విద్యుత్ ఘాతంతో గెదె మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో సోమవారం జరిగింది. బాధిత రైతు కథనం మేరకు.. మండల కేంద్రానికి చెందిన రాయికంటి బాల్‌రాంకు చెందిన గెదె సోమవారం ఉదయం మేత మేస్తు, విద్యుత్ స్థంభానికి తగలడంతో, విద్యుత్ ఘాతంతో అక్కడికక్కడే మృతి చెందిందని రైతు బాల్‌రాం తెలిపారు. గెదె విలువ దాదాపు ఒకలక్ష 30వేలు ఉంటుందని, తనకు ప్రభుత్వం ఆర్థిక సహాయం చేసి, ఆదుకోవాలని ఆయన కోరారు.

# రైతులు రైతు బీమా దరఖాస్తు చేసుకోవాలి

★మండల వ్యవసాయ అధికారి లావణ్య



కందుకూరు, మేజర్‌న్యూస్ (ఆగస్టు 11): రైతు బీమా దరఖాస్తు చేసుకోని రైతులు రేపటి వరకు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి లావణ్య తెలిపారు. సోమవారం పత్రిక ప్రకటనలో తెలుపుతూ... మండలం లోని రైతులు జూన్ 05 వరకు పట్టాపాస్ బుక్ వచ్చిన వారికి, ఇంతవరకు రైతు బీమా చేసుకోని రైతులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. 14 ఆగస్టు 1996 నుండి 14 ఆగస్టు 2007 మధ్యలో పుట్టిన రైతులు మాత్రమే అర్హులని, ఆధార్ కార్డులో 18 నిండి 59 సంవత్సరాలు వయస్సు ఉన్న రైతులు మాత్రమే బీమా చేసుకోవాలని పేర్కొన్నారు. కొత్తగా పాసుబుక్ వచ్చిన రైతులు దరఖాస్తు ఫారం, రైతు పట్టాదారు పాసుబుక్ లేదా జిరాక్స్,తాహసీల్దార్‌తో డిజిటల్ సంతకం అయిన డిఎస్ పేపర్, రైతు ఆధార్‌కార్డు, నామిని ఆధార్‌కార్డు తీసుకుని రైతువేదికల వద్ద వ్యవసాయ విస్తరణ అధికారులకు స్వయంగా వచ్చి రైతు బీమా దరఖాస్తులను అందజేయాలని ఆమె కోరారు.గతంలో రైతు బీమా చేసుకున్న రైతులు రైతు బీమాలో ఆధార్ లేదా నామిని లో మార్పులు చేర్పులు ఉంటే ఒకవేళ నామిని చనిపోతే మార్పుల కొరకు ఏఈవో ను సంప్రదించాలని వ్యవసాయ అధికారి తెలిపారు. ఇట్టి అవకాశాన్ని మండల రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



కందుకూరు, మేజర్‌న్యూస్ (ఆగస్టు 11): మండలంలోని కొత్తూర్ గ్రామానికి చెందిన మంత్రి భాస్కర్ ఈనెల 6న అనారోగ్యంతో మృతి చెందాడు. సోమవారం గ్రామంలోని భీమ్‌సేనా యువజన సంఘం భాస్కర్ కుటుంబ సభ్యులను పరామర్శించి 16 వేల 580 రూపాయల ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

ఎస్‌బిఐ బ్యాంక్ మేనేజర్ రవికుమార్




కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఆగస్టు 11): ప్రధానమంత్రి బీమా పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కందుకూరు బ్రాంచ్ మేనేజర్ రవి కుమార్ సూచించారు. ఆర్‌బిఐ వారి సౌజన్యంతో ఇంటిగ్రేటెడ్ డెవలప్‌మెంట్ సొసైటి ఆధ్వర్యంలో సీఎఫ్ఎల్, ఎస్‌బిఐ సహకారంతో మండలంలోని బేగరికంచెలో జనసురక్ష క్యాంప్‌లో ఇన్సూరెన్స్ పథకాలపై అవగాహన కల్పించారు. పీఎంజెజెబివై, పీఎంఎస్‌బివై, ఎపిఎవై, ఏపీవై బీమా పథకాలతో పాటు, జన్‌ధన్ ఖాతాలై సైబర్ మోసాల గురించి వివరించారు. కార్యక్రమంలో సీఎఫ్ఎల్ కౌన్సిలర్ ఎస్‌కె రిఫియా, మల్లేష్, సీఎస్‌పీ సెంటర్ రజి, అంగన్వాడి టీచర్ మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# విశ్వనాథ్ పూర్ కక్రవేణి నది నుండి ఇసుక తవ్వకాలకు అనుమతి ఇవ్వకండి

## జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌కు రైతుల వినతి

**యాలాల మేజర్ న్యూస్ :(ఆగస్టు 11)**
మండలం పరిధిలోనీ విశ్వనాథ్ పూర్ కక్రవేణి నది నుండి ఇసుక తవ్వకాలకు అనుమతి ఇవ్వకూడదని సోమవారం వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌ను రైతులు కలిసి వినతి పత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా యాలాల్ మాజీ జడ్పీటీసీ సిద్రాల శ్రీనివాస్ ఈ సందర్బంగా మాట్లాడుతూ.... ఇసుక అక్రమ రవాణాను కట్టడి చేయకుంటే భవిష్యత్తులో వివిధ గ్రామాల్లో భూగర్భ జలమట్టం పడిపోయి నీటి ఎద్దడి తలెత్తక తప్పదని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ పరిణామం తాగు,సాగు నీటి రంగాలపై తీవ్ర ప్రభావం చూపుతుంది.ఈ నేపథ్యంలో ఇసుక అక్రమ రవాణా అరికట్టేందుక కఠిన చర్యలు తీసుకోవాలని రైతులను దృష్టిలో పెట్టుకొని కాగ్నా,కాకరవేణి నది పరివాహక గ్రామాల నుంచి ఇసుక అక్రమ తవ్వకాలకు అనుమతి ఇవ్వదాన్ని రైతులు ప్రజలు కోరుతున్నారు. కాగ్ననదీ చుట్టూ నిరంతరం నిఘా వేయాలని,ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఫిర్యాదు చేయడంతో సానుకూలంగా స్పందించి అనుమతులు ఇవ్వమని రైతులకు హామీ ఇచ్చినట్లు తెలిపారు,ఈ కార్యక్రమంలో యాలాల్ గోవిందరావుపేట్ గ్రామాల రైతులు గుర్రాల శ్రీనివాస్ రెడ్డీ,బుర్నపురి నాగప్ప,మాధవరెడ్డి,అశోక్,గజ్జల్ల మల్లప్ప, అహ్మద్,బసప్ప పీర్నయిపల్లి, భాస్కర చారి,బషీర్ తదితరులు పాల్గొన్నారు.



# రాహుల్ గాంధీకి ఈసీ నోటీస్ ఇవ్వడం తగదు

## డిసిసి అధ్యక్షులు, పరిగి ఎమ్మెల్యే టిఆర్ఆర్.....

**పరిగి. మేజర్ న్యూస్ (ఆగస్ట్ 11)**
లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి నోటీస్ ఇవ్వడం తగదని డిసిసి అధ్యక్షులు, పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రాం మోహన్ రెడ్డి అన్నారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... లోక్ సభ పక్ష నేత రాహుల్ గాంధీ గత లోక్ సభ ఎన్నికల్లో బిజెపి పార్టీ అధికారం సాధించడంలో వోట్ చోరీ జరిగిందని ఆరోపిస్తూ తగు సాక్షాలు మీడియా ముందు వ్యక్తపరిచారని గుర్తు చేశారు. మహారాష్ట్ర లో ఒకే ఇంట్లో 80 ఓట్లు ఉన్నట్టు ఓటర్ లిస్ట్‌లో నమోదు చేశారని, సరైన ఇంటి అడ్రస్ లేకుండా కొన్ని వేల ఓట్లు అదేవిధంగా ఒకే వ్యక్తికి చెందిన నాలుగైదు ఓట్లు చేసి ఎన్నికల్లో గెలిచారని రాహుల్ గాంధీ ఆరోపించారని తెలిపారు.



ఒక పార్లమెంట్ పరిధిలో లక్ష ఓట్లు డూప్లికేట్ ఓట్లు ఉన్నట్టు గుర్తించి వాటిని సాక్షాధారాలతో సహా రాహుల్ గాంధీ మీడియా ముందు చూపిస్తే ఎలక్షన్ కమిషన్ నోటీసు ఇవ్వడం విడ్డూరంగా ఉందన్నారు. బిజెపి సుమారు 25 సీట్లలో ఇలాంటి చర్యలు చేపట్టి అధికారంలోకి వచ్చిందని ఆ 25 సీట్లలో బిజెపి అధితక్కువ మెజార్టీతో గెలిచి అధికారంలోకి వచ్చిందని తెలిపారు.భారత ఎన్నికల సంఘం ఓటర్ లిస్టును డిజిటల్ రూపంలో ఇవ్వకుండా ప్రింట్లలో

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే టిఆర్ఆర్

ఇచ్చి ఈ విషయాన్ని లోతైన పద్ధతుల్లో విశ్లేషించకుండా అడ్డుకుంటుందని బిజెపి పార్టీతో కుమ్మక్కై బిజెపిని అధికారంలో తేవడానికి ఎలక్షన్ కమిషన్ పనిచేస్తుందని రాహుల్ గాంధీ నిర్దిష్టమైన ఆరోపణ ఈ ఆరోపణను ఖండించి నిరాధారమైన ఆరోపణ అని నిరూపించాల్సిన ఎలక్షన్ కమిషన్ రాహుల్ గాంధీ కి నోటీసులు ఇస్తే కాంగ్రెస్ తరపున పెద్ద ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.

# ఘనంగా 'హర్ ఘర్ తిరంగా' ర్యాలీ

- 75 మీటర్ల భారీ త్రివర్ణ పతాకంతో ఊరేగింపు
- దేశభక్తి నినాదాలతో ఉత్సాహం



**మేడ్చల్, మేజర్ న్యూస్ (ఆగస్టు,11):** దేశభక్తి జోష్‌తో మేడ్చల్ పట్టణంలో సోమవారం 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది. భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఆధ్వర్యంలో, యువమోర్చా సహకారంతో సుమారు 75 మీటర్ల పొడవైన భారీ త్రివర్ణ పతాకాన్ని మోస్తూ బీజేపీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, ప్రజలు ర్యాలీగా పాల్గొన్నారు.మేడ్చల్ బీజేపీ మున్సిపల్ అధ్యక్షురాలు జెల్లీ శైలజ హరినాథ్ ఆధ్వర్యంలో, ఎంపీడీఓ కార్యాలయం నుంచి ప్రారంభమైన తిరంగా యాత్ర, డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం, వివేకానంద విగ్రహం మీదుగా హౌసింగ్ బోర్డు వరకు సాగింది. విద్యార్థులు, యువకులు జాతీయ జెండాను ఊపుతూ "భారత్ మాతా




కీ జై" నినాదాలు గర్జించారు.మాజీ రూరల్ జిల్లా బీజేపీ అధ్యక్షులు పి. విక్రంరెడ్డి ముఖ్య అతిథిగా మాట్లాడుతూ, "దేశ ప్రజలందరూ ఐక్యంగా ఉన్నప్పుడే దేశం అభివృద్ధి చెందుతుంది" అన్నారు. పహల్గామ్ దాడి అనంతరం 'ఆపరేషన్ సింధూర్'లో వీర జవాన్లు చూపిన త్యాగస్ఫూర్తిని ఆయన స్మరించారు. దేశ ఐక్యత కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరులకు నివాళులర్పించారు.
కార్యక్రమంలో మున్సిపల్ ప్రధాన కార్యదర్శులు జాకట ప్రేమ్ దాస్, వంశీ విజయ్, మున్సిపల్ ఉపాధ్యక్షులు మైసరి రాజు, లవంగ శ్రీకాంత్, మాజీ జిల్లా ఉపాధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, యువమోర్చా రాష్ట్ర నాయకులు రాగం అర్జున్, సీనియర్ నాయకులు చిర్ల సత్యనారాయణ, సర్వేశ్వర్ రెడ్డి, విష్ణు మూర్తి, సురేందర్ రెడ్డి, అవినాష్ చారి, వంశీధర్ రెడ్డి, మల్లారెడ్డి, డి.సాయి కుమార్, వెంకటేష్, నర్సింగ్ రావు, మహిళా నాయకులు అనిత, శోభ రెడ్డి, అనిల్ రెడ్డి, ఈశ్వర్ కూర్మ, మహేష్ గౌలికర్, జాకట బాబు రాజు (జేబీఆర్), కేశవా రెడ్డి, ప్రణయ్, మహేందర్, నరేందర్, వెంకటేశ్వర్లు, యువజన సంఘ నాయకులు, పాఠశాల విద్యార్థులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# మారేపల్లితండాకు రోడ్డు మంజూరు చేయండి సార్

- ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డికి వినతి పత్రం అందచేసిన తండా వాసులు



ఎమ్మెల్యేకు వినతి పత్రం అందచేస్తున్న మారేపల్లితండా వాసులు

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (అగష్టు 11):**
పెద్దేముల్ మండల మారేపల్లి తండాలో సంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్ దేవాలయంకు సీసీ రోడ్డుతో పాటు బోరు మంజూరు చేయాలంటు సోమవారం పెద్దేముల్ మండల మారేపల్లితండా వాసులు, యువకులు స్థానికి ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డికి వినతి పత్రం అందచేశారు. సేవాలాల్ మహరాజ్ దేవాలయంకు రోడ్డు లేక ప్రతి ఏటా ఇబ్బందులు పడటం జరుగుతుం దన్నారు. అంతేగాకుండా ప్రాథమిక పాఠశాలకు ప్రహరి గోడ, కోటపల్లి కాలువ నుండి గ్రామం వరకు బీటీ రోడ్డు మంజూరు చేయాలన్నారు. ఈ విషయాన్ని గత పాలకులకు విన్న వించిన ఎవరు పట్టించుకోవడం లేదని, వెంటనే సేవాలాల్ దేవాలయం వరకు సీసీ రోడ్డుతో పాటు బోరు మంజూరు చేయాలని ఎమ్మెల్యేను కోరారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రోడ్డి తప్పకుండా మంజురు చేస్తానని చెప్పడంతో తండా వాసులు ఆనందం వ్యక్తం చేశారు. వారితో పాటు మండల పార్టీ అధ్యక్షుడు గోపాల్ ఉన్నారు.

## భక్తిశ్రద్ధలతో ఘనంగా బంగారు మైసమ్మ

# బోనాల ఉత్సవాలు



బోనాల ఊరేగింపులో మహిళలు

**చౌడాపూర్,మేజర్ న్యూస్ (ఆగస్టు 11 ):**
చౌడాపూర్ మండల పరిధిలోని మక్త వెంకటాపూర్ గ్రామంలో గ్రామ దేవత శ్రీ బంగారు మైసమ్మకు గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో బంగారు మైసమ్మ బోనాల ఉత్సవాలను నిర్వహించడం జరిగింది. జరిగింది.గ్రామంలోని మహిళలు వండిన అన్నంతో పాటు పాలు,పెరుగు,బెల్లం, కొన్నిసార్లు ఉల్లిపాయలతో కూడిన బోనాన్ని మట్టి లేక రాగి కుండలతో చేసిన బోనాన్ని తమ తలపై పెట్టుకుని,డప్ప వాయిద్యాలతో,ఆటగాళ్ళును తోలుకొని బంగారు మైసమ్మ తల్లి గుడికి వెళ్లి,బోనాల కుండలను చిన్న వేప రెమ్మలతో, పసుపు, కుంకుమ లేక కడి తో అలంకరించి, దానిపై ఒక దీపం ఉంచి గుళ్లో దేదీప్యమానంగా అలంకరించి ప్రతి ఒక్కరూ మొక్కులు చెల్లించుకుంటారు. యువతి,యువకులు ఆట,పాటలతో పోతారాజుల విన్యాసాలతో బండ్లు, బోనాల ఊరేగింపు నిర్వహించారు.ఈ సందర్బంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ వర్షాలు బాగా కురిపించి,ప్రజలను సుఖసంతోషాలతో ఉండేలా చూడాలని అమ్మవారికి ప్రత్యేకంగా పూజలు నిర్వహించడం జరిగింది. ప్రతి ఏటా శ్రావణమాసం మూడో సోమవారం రోజు గ్రామ ప్రజలంతా భక్తిశ్రద్ధలతో ఉపవాసం ఉంటూ తమ యొక్క కోరికలు తీర్చే అమ్మవారికి మొక్కులు చెల్లించుకుంటారని అన్నారు.ఈ కార్యక్రమంలో సిటిఓ రామచందర్,మండల నాయకులు రాందాస్ నాయక్,అశోక్,వెంకట్,కృష్ణ ముదిరాజ్,శంకర్ తదితరులు పాల్గొని బంగారు మైసమ్మ అమ్మవారి బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగింది.



## వ్యక్తిగత పరిశుభ్రతను పాటించడం వల్ల నులిపురుగులు రాకుండా నియంత్రించవచ్చు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి





ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఆగస్టు 11) : వ్యక్తిగత పరిశుభ్రతను పాటించడం వల్ల నులిపురుగులు రాకుండా నియంత్రించవచ్చు అని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సూచించారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని కస్తూర్బా గాంధీ ఆశ్రమ పాఠశాలలో సోమవారం స్థానిక నాయకులతో కలిసివిద్యార్థిని లకు ఆల్బాండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు .ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నులి పురుగులతో ఒక్కొక్కసారి ప్రాణాంతకమైన సమస్యలు సంభవిస్తాయని రక్తహీనతకు 60 శాతం నులిపురుగులే కారణమని ఆయన వివరించారు.ముఖ్యంగా సంవత్సరం పిల్లవాడి నుంచి, 19 సంవత్సరాల యువకుడి వరకు ఈ మాత్రలు వేసుకోవచ్చు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వైద్య సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

## ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందేలా కృషి చేయాలి : మున్సిపల్ కమిషనర్ వెంకట్రామ్

★మున్సిపల్ కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సమావేశం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఆగస్టు 11):ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు జల్ పల్లి ప్రజలకు అందేలా వార్డ్ ఆఫీసర్లు కృషి చేయాలని మున్సిపల్ కమిషనర్ వెంకట్రామ్ అన్నారు. ఈ మేరకు సోమవారం జల్ పల్లి మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ వెంకట్రామ్ వార్డ్ ఆఫీసర్లతో కలిసి ఇందిరమ్మ ఇండ్ల సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ. జల్ పల్లి మున్సిపాలిటీ పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద మొత్తం 271 ఇండ్ల నిర్మాణానికి అర్హులు ఎంపికయ్యారన్నారు. అందులో భాగంగా 125 మంది లబ్ధిదారులు బేస్ మెట్ పనులు పూర్తి చేశారని అన్నారు. అందులో 142 మంది లబ్ధిదారులు ఆసక్తి చూపడం లేదని, వారి స్థానంలో కొత్తవారిని ఎంపిక చేసేలా వార్డ్ ఆఫీసర్లు కృషి చేయాలని కోరారు. నిర్మాణం పూర్తయిన ఇండ్లకు వివిధ స్టేజీలను బట్టి బిల్లులు అందించడం జరుగుతుందని కమిషనర్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల కమిటీ పూర్తి నివేదికను కలెక్టర్ కార్యాలయానికి పంపి, జల్ పల్లిలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పూర్తి సహకారం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ భానుచందర్, వార్డ్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ కాలనీ డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఆగస్టు 11):జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీలో నెలకొన్న డ్రైనేజీ సమస్యకు మున్సిపల్ అధికారులు శాశ్వత పరిష్కారం చేపట్టారు. శ్రీరామ కాలనీ ప్రధాన రహదారిలో గత రెండు నెలలుగా డ్రైనేజీ సమస్యతో స్థానిక ప్రజలు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో మున్సిపల్ కమిషనర్ వెంకట్రామ్ స్పందించి, డ్రైనేజీ లీకేజీకి గల కారణాలను స్థానిక మాజీ కౌన్సిలర్ కే లక్ష్మీనారాయణను అడిగి తెలుసుకొని, సమస్యను పరిష్కరించేలా అధికారులకు ఆదేశించారు. ఈ మేరకు సోమవారం మున్సిపల్ సిబ్బంది అక్కడ ఉన్న డ్రైనేజీ పాత పైపులను తొలగించి, కొత్త పైపులను వేశారు.శ్రీరామ కాలనీలో గతంలో డ్రైనేజీ పైప్ లైన్ లు చిన్నవిగా వేయడమే దీనికి కారణమని, వాటి స్థానంలో పెద్ద పైపులు వేయడంతో శ్రీరామ కాలనీ ప్రధాన రహదారి డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఈ సందర్భంగా కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ రతన్, మున్సిపల్ పారిశుద్ధ్య విభాగం సూపర్వైజర్ బి కుమార్, సిబ్బంది ఉన్నారు.

## ద్విచక్ర వాహనంపై వెళ్తున్న వ్యక్తిని ఢీ కొట్టిన టిప్పర్

గండిపేట్, మేజర్ న్యూస్ (ఆగస్టు 11)ద్విచక్రనంపై వెళ్తున్న వ్యక్తి ని టిప్పర్ ఢీ కొట్టి ప్రాణాలు బలి తీసుకున్న సంఘటననార్సింగి లో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నార్సింగి రోటరీ-1 వద్ద సోమవారం ఉదయం సుమారు 13:30 గంటల సమయంలో ఒక రోడ్డు ప్రమాదం జరిగిందని సమాచారం రావడంతో సంఘటన స్థలానికి చేరుకున్నామని తెలిపారు. రోడ్డు ప్రమాదంలో జంగయ్య వయసు 42 సం. స్వగ్రామం సారూర్నగర్ వృత్తి మేసన్ గుర్తించామని తెలిపారు. జంగయ్య హోండా యాక్టివా ఖీఖ11ఇగ1596 ద్విచక్ర వాహనం నడుపుతూ ఉండగా. నారాయణ వయసు 44 సంవత్సరాలు నిర్లక్ష్యంతో వేగంగా టిప్పర్ లారీ (నేమ్ ఖీఖ15జం6336) తో జంగయ్య ను ఢీకొట్టడం వలన అక్కడికక్కడే మృతిచెందాడు అని ప్రాథమిక విచారణలో తేలిందన్నారు. ఈ సంఘటన పై కేసు నమోదు చేసి. మృతదేహాన్ని ఉస్మానియా జనరల్ హాస్పిటల్‌కు లలించామని వెల్లడించారు.

## బుర్హాన్ ఖాన్ చెరువును పరిశీలించిన మున్సిపల్ కమిషనర్

### చెరువు తూమ్ నుండి నీరు సాఫీగా వెళ్తుంది



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఆగస్టు 11):బుర్హాన్ ఖాన్ చెరువును జల్ పల్లి మున్సిపల్ కమిషనర్ వెంకట్రామ్ పరిశీలించారు. సోమవారం మున్సిపల్ అధికారులతో కలిసి ఆయన చెరువులో ఉన్న నీటిని, చెరువు తూమ్ ద్వారా వెళ్తున్న నీటిని పరిశీలించారు.భారీ వర్షాల కారణంగా చెరువు నిండిన, తూమ్ నుంచి నీరు బాలాపూర్ పెద్ద చెరువుకు సాఫీగా వెళుతుందని, చెరువు సమీపంలో ఉన్న ఉస్మాన్ నగర్ ప్రజలకు ఎలాంటి ప్రమాదం లేదని తెలిపారు. బాలాపూర్ పోలీస్ స్టేషన్, సాలే భామ్ భావి సమీపంలో ఉన్న నాలాలో వేసిన బండరాళ్లను తొలగించే ప్రయత్నం చేస్తామని, ఆ బండరాళ్లకు బుర్హాన్ ఖాన్ చెరువుకు ఎలాంటి సంబంధం లేదని కమిషనర్ తెలిపారు.



## జాతీయ పునఃనిర్మాణమే ఏబీవీపీ లక్ష్యం




చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఆగష్టు 11): అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ చేవెళ్ల శాఖ ఆధ్వర్యంలో సోమవారం నగర సభ నిర్వహించి కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈకార్యక్రమానికి హాజరైన శంషాబాద్ కన్వీనర్ కళ్లెం సూర్యప్రకాష్, నగర కార్యదర్శి కుర్వ మహిపాల్ మాట్లాడుతూ.... జాతీయ పునఃనిర్మాణమే లక్ష్యంగా జ్ఞాన, శీలం, ఏకత, సిద్ధాంతాలతో జాతీయ భావాలు నింపుతున్న ఏబీవీపీ ఏర్పాడి 75ఏళ్లు అవుతుందన్నారు. విద్యారంగా సమస్యల పరిష్కారమే కాకుండా దేశ భక్తిని పెంపొందించేందుకు మరెన్నో ఉద్యమాలు చేస్తుందన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థుల సంస్థగా నిలిచిందన్నారు. నగర అధ్యక్షులుగా శివకుమార్, నగర కార్యదర్శిగా హరిక, ఉపాధ్యక్షులుగా హర్షిత, అనిల్, హరికృష్ణ, మహేశ్వరి, సంయుక్త కార్యదర్శులుగా శిరీష, వివేకానంద అకాష్, ప్రశాంత్, ఎస్ఎఫ్‌డీ కన్వీనర్ జైపాల్, మణిచందన్, ఎస్ఎఫ్ఎస్ కన్వీనర్‌గా మల్లేష్, వెంకటేష్, అక్షయ, మహిళా కన్వీనర్‌గా పావని, ప్రవళిక, సభ్యులుగా సందీప్, నాజర్, అక్షిత, శ్రావణి, లావణ్య తదితరులు ఉన్నారు.

## నులిపురుగుల నిర్మూలనకు ఆల్బెండజోల్ మాత్రలు

### -చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఆగష్టు 11): నులిపురుగుల నిర్మూలనకు 1ఏళ్ల నుంచి 19ఏళ్ల వయస్సులోపు వారికి ఆల్బెండజోల్ మాత్రలు వేయించాలని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా సోమవారం చేవెళ్ల మండల కేంద్రంలోని ఆలూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... బాలబాలికల్లో నులిపురుగుల సమస్యల నిర్మూలనే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతియేటా ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేస్తుందన్నారు. చిన్నారులకు ప్రతి ఏడాది రెండు విడతల్లో నులిపురుగుల నివారణ మాత్రలు వేయాలన్నారు. ఆల్బెండజోల్ మాత్రలు వేయడం వల్ల చిన్నారులు సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారన్నారు. వారి పెరుగుదలకు తోడ్పాడుతుందన్నారు. ఈకార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మర్పల్లి మాలతీకృష్ణారెడ్డి, ఎంఈవో పురన్‌దాస్, మార్కెట్ కమిటీ చైర్మెన్ గడ్డమీది పెంటయ్యగౌడ్, మండల అధ్యక్షులు వీరేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ విజయలక్ష్మినర్సింలు, మాజీ ఎంపీటీసీలు పరిగి శ్రీశైలం, నరేందర్, మార్కెట్ కమిటీ డైరెక్లర్లు జనార్దన్, యాదిరెడ్డి,గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు తదితరులు ఉన్నారు.

## కార్పొరేట్ బ్యాంకులకు ధీటుగా డిసిసిబి బ్యాంక్ నాబార్డు జిఎం ముఖర్జీ



ఆమనగల్లు మేజర్ న్యూస్ (ఆగస్ట్ 11)కార్పొరేట్ బ్యాంకులకు ధీటుగా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో డిసిసిబి బ్యాంకులు లాభాల బాటలో పయనిస్తున్నాయని నాబార్డు జిఎం ముఖర్జీ అన్నారు. సోమవారం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో ఉన్న డీసీసీబీ బ్యాంకును నాబార్డు జిఎం ముఖర్జీ, ఏజీఎం శ్రీనివాసరావు, మేనేజర్ స్వప్నిల్, డిసిసిబి చైర్మన్ మామిళ్లపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసిసిబి బ్యాంకులను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆదేశాల ప్రకారం కొనసాగించడం జరుగుతుందన్నారు. ఖాతాదారులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతోపాటు, ఆన్లైన్ బ్యాంకింగ్ సేవలు కూడా ప్రారంభమయ్యాయనీ గుర్తు చేశారు. ఆమనగల్లు డిసిసిబి బ్యాంకులు జిల్లాలోనే అత్యధికంగా రూ. 25 కోట్ల బంగారు ఆభరణాలపై రుణాలు ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ తో పాటు అధికారులు సిబ్బందిని అభినందించారు. గత సంవత్సరం నుండి డిసిసిబి బ్యాంకులు లాభాల బాటలో నడుస్తున్నాయని పేర్కొన్నారు. ఆయన వెంట ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా డిసిసిబి సీఈవో పురుషోత్తం, రంగారెడ్డి జిల్లా డైరెక్టర్ భూపాల్ రావు తదితరులు పాల్గొన్నారు.

## దహనసంస్కారాల కోసం వైకుంఠ రథం ఏర్పాటు



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఆగష్టు 11): చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని కందవాడ వార్డులో కీ.శే.శేరి గోపాల్‌రెడ్డి జ్ఞాపకార్థంగా కుమారులు దశరథరెడ్డి, బాల్‌రెడ్డిలు ప్రజల అవసరాల నిమిత్తం వైకుంఠరథం ఏర్పాటు చేశారు. సోమవారం చేవెళ్ల మున్సిపాల్ కమిషనర్ వెంకటేశం, సీఐ భూపాల్‌శ్రీధర్ దాతలతో కలిసి వైకుంఠరథాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... మున్సిపల్ పరిధిలో దాహనసంస్కారాల కోసం దాతలు తండ్రి జ్ఞాపకార్థంగా వైకుంఠ రథం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఎవరైన మరణిస్తే వైకుంఠ రథాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచులు మల్గారి మోహన్‌రెడ్డి, అరుంధతిసాయిరెడ్డి, సీనియర్ నాయకులు బల్వంత్‌రెడ్డి, ముడిమ్యాల సొసైటి వైస్ చైర్మెన్ మల్లేష్, మాజీ ఎంపీటీసీలు శేరి పెంటారెడ్డి, రవీందర్‌గౌడ్, నాయకులు వెంకట్‌రాంరెడ్డి, మల్లేష్, సునీల్‌చారి తదితరులు ఉన్నారు.

# ప్రజా వాణీ అంటే అధికారులకు ఇంత అలుసా?

### – జాడలేని విద్యుత్, ఆరోగ్య, వ్యవసాయ అధికారులు

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (అగష్టు 11)ః** ప్రతి సోమవారం మండల కేంద్రంలో జరుగు ప్రజా వాణీ కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు హాజరు కావాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలున్నా, పెద్దేముల్ మండలంలో మూడు, నాలుగు శాఖల అధికారులు తప్ప మిగిత శాఖల అధికారులు అసలుకే రావటం లేదు. ముఖ్యంగా విద్యుత్, వైద్య, వ్యవసాయ, ఇరిగేషన్, ఆర్అండ్బీ, విధ్య, అటవి శాఖతో పాటు పలు శాఖల అధికారులు జాడ లేకుండా పోయారు. సోమవారం జరిగిన ప్రజా వాణిలో ఉపాధి హమి, అంగన్వాడీ, మండల పరిషత్ అధికారులు తప్ప ఎవరు హాజరు కాకా పోవడంతో ప్రజా వాణీ కళ తప్పింది. కాగ రెవెన్యూ శాఖ అధికారులతో పాటు పలు శాఖల అధికారులు నామ మాత్రంగా అప్పు డప్పుడు హాజరవుతున్నారని పలు గ్రామాల ప్రజలు అంటున్నారు. పలు అంశాల పై పిర్యాదులు చేయాలన్న పలు శాఖల అధికారులు లేక ఎంపీడీఓ లేదా, ఉపాధి పీఓలకు పిర్యాదులు అందచేయ వలసి వస్తుందని అంటున్నారు.కాగ ఇప్పటి వరకు విద్యుత్తో పాటు పెంక్షన్లపై పిర్యాదులు చేసిన నేటి వరకు ఒక్కటి అమలు కాలేదని పెద్దేముల్, నాగులపల్లి, జనగాంతో పాటు పలు గ్రామాల రైతులు అంటున్నారు. ముఖ్యంగా పంట పోలాల్లో విద్యుత్ వైర్లు వ్రేలాడటం, ట్రాన్స్ ఫార్మర్ల వద్ద ఫీజులు సక్రమంగా లేక కరెంటు కట్ కావడంతో పాటు పలు సమస్యలతో రైతులు ఇబ్బందులు పడుతున్న తమ గోడు ఎవరికి చెప్పాలని రైతులు ప్రశ్నిస్తున్నారు. అంతేగాకుండా పలు శాఖల అధికారులు ఇష్టం వచ్చినట్లు వస్తున్నారు. ఇప్పటికైన ఉన్నతాధికారులు స్పందించి ప్రజా వాణీ కార్యక్రమం లో అన్ని శాఖల అధికారులు పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతు న్నారు. సోమవారం జరిగిన ప్రజా వాణీ కార్యక్రమ ంలో ఉపాధి ఏపిఓ నర్సిములు, అంగన్వాడీ సుప్పవై జర్ సునిత, మండల పరిషత్ టైపీష్ట్ స్వరూప రాణీతో పాటు తదితరులు పాల్గోన్నారు.



పెద్దేముల్ ప్రజా పాల్గోన్న ఆర కోర అధికారులు

# నులి పురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రమే తప్పనిసరి



**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 11):** జాతీయ నులి పురుగుల నిర్మూలన దినం సందర్భం గా కుల్కచర్ల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులకు మండల వైద్యాధికారి డాక్టర్ కిరణ్ కుమార్ గౌడ్, ఆరోగ్య సిబ్బందితో కలిసి మాత్రలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బొలుసని భీంరెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనే యులు ముదిరాజ్, పిఏసిఎస్ చైర్మన్ మొగులయ్య, ఎంపిడిఓ రామకృష్ణ నాయక్, ఎంఇఓ హబీబ్ అహ్మ ద్, బిజేపి మండల అధ్యక్షుడు గుడాల వెంక టేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ... నూలి పురుగుల వల్ల పిల్లలో ఎదుగుదల తగ్గ డం, చురుగ్గా లేకపోవడం, చదువులో వెనుక బడి పోవడం వంటి లక్షణాలు వుంటాయని చెప్పారు. నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం ద్వారా ఈ మాత్రలు మింగించడం వల్ల పిల్లల్లో రక్త హీనత నియంత్రణతో పాటు పోషకాహార ఉపయోగతను మెరుగు పరుస్తోందని చెప్పారు.భోజనానికి ముందు తర్వాత, మలవిసర్జన తర్వాత సబ్బుతో చేతులను శు భ్రం చేసు కోవాలన్నారు. అదే విధంగా మండల పరిధిలోని అన్ని గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు, కళాశాలల్లో సంవత్సరం నుంచి 19సంవత్సరాల లోపు చిన్నారులకు, విద్యార్థులకు వైద్య సిబ్బంది ఆల్బెండోజల్ మాత్రలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యుడు చందర్ నాయక్, దిశా అడ్వైజరీ కమిటీ సభ్యుడు జానకి రాం,జోగు వెంకట య్య గౌడ్,గాదె మహిపాల్,సిహెచ్ ఆనందం, హెల్త్ అసిస్టెంట్ వెంకటయ్య, ఎఎన్ఎం జంగమ్మ, ఆశా వర్కర్లు,జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల మహిళా ఉపా ధ్యాయ బృందం, విద్యార్థినులు పాల్గొన్నారు.



**పరిగి రూరల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 11):** అప్పా జంక్షన్ నుండి మన్నెగూడ వరకు జరిగే నేషనల్ హైవే పనులను మొయినాబాద్ వద్ద జరుగుతున్న

# నేషనల్ హైవే 163 పనులను పరిశీలించిన పరిగిఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి...

బైపాస్ రోడ్డు పనులను పరిగి ఎమ్మెల్యే,డి.సి.సి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి పరిశీలిం చారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.... రూ.1050కోట్లతో అప్ప జంక్షన్ నుంచి మన్నెగూడ వరకు నిర్మించబోయే నేషనల్ హైవే పనులకు అన్ని అడ్డంకులు తొలగాయని చెప్పారు.రోడ్డుకు ఇరువై పులా ఉన్న మర్రి చెట్ల విషయంలో గ్రీన్ ట్రిబ్యునల్ లో కేసు వేసిన పర్యావరణ వేత్తలు,కేసును ఉపసం హరించుకుం టామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే టిఆర్ఆర్ వెల్లడించారు.అదేవిధంగా మన్నెగూడ నుంచి కొడంగల్ నియోజకవర్గంలోని కర్ణాటక సరిహద్దు వరకు రూ.1000కోట్లతో నాలుగు లైన్ల రహదారి మంజూరైందని తెలిపారు.అప్పా జంక్షన్ నుండి మన్నెగూడ మీదుగా కొడంగల్ నియోజక వర్గంలోని కర్ణాటక సరిహద్దు వరకు మొత్తం రూ.2000 కోట్లతో నాలుగు లైన్ల రహదారి మంజూరైందని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రోడ్డు పనులను త్వరితగతిన పూర్తి చేయడానికి కృతనిశ్చయంతో ఉన్నారని పేర్కొన్నారు.ఈ రహదారి పూర్తి స్థాయిలో పూర్తయితే రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు,ప్రాంతీయ అభివృద్ధికి ఊతమివ్వనుందని ఆయన అన్నారు. నిర్మాణంలో ఉన్న రహదారి పనులు వేగవంతంగా పూర్తిచేయడంలో ప్రత్యేక చొరవ తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే టి . రామ్మోహన్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు వేసి ప్రారంభించిన నాయకులు...

**దౌల్తాబాద్, మేజర్ న్యూస్(ఆగస్టు 11):** మండలంలోని చల్లాపూర్ గ్రామంలో గడ్డం రేణుక,వద్ది గౌరమ్మ లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు వేసి నాయకులు ప్రారంభించారు.ఈ సందర్భంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం అన్నారు. పేదల సొంతింటి కల నెరవేర్చే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం దశలవారీగా ఇందిరమ్మ పథకం ద్వారా పేదలందరికీ ఇండ్లను అందిస్తామన్నారు.ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ శరణయ్య,మాజీ జడ్పీటీసీ పకిరప్ప,రాజ్ న్యూస్ రీపోటర్ ఎన్.శేఖర్,కోలుముల శ్యామప్ప,ఎబిఎన్ రీపోటర్ హన్మంతు, పంచాయతీ సెక్రెటరీ వెంకటేష్,సి.సుదర్శన్,మాల వెంకటప్ప, కోలుముల రాజు, కె.రమేష్, తదితరులు పాల్గొన్నారు.



# ఇల్లు కూలి కడేద్దు మృతి...

**బషీరాబాద్,మేజర్ న్యూస్( ఆగ స్టు 11):** మండలం పరిధిలోని క్యాద్గిరా గ్రామంలో ఆదివారం రా త్రి కురిసిన భారీ వర్షానికి ఇల్లు కూలి కాడెద మృతి.. వివరాలు ఇలా ఉన్నాయి. క్యాద్గిరా చెందిన రైతు మహమ్మద్ అహ్మద్ అనే రైతు తన దగ్గర కాడెద్దులు ఉన్నా యి. ఆదివారం రాత్రి వర్షం కుర వడంతో తను ఉంటున్న ఇంట్లోనే రెడ్లను కట్టేశాడు రాత్రి కురుస్తున్న వర్షానికి అమాంతంగా ఇల్లు కూలి ఎద్దుపై పడటంతో ఎద్దు అక్కడికక్కడే మృతి చెందింది. రైతును ప్రభుత్వం ఆదుకోవాలని రైతు వేడుకుంటున్నారు.


కూలిన ఇల్లు నుంచి ఎద్దుని బయటికి తీస్తున్న దృశ్యం

## రైతు బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి
## మండల వ్యవసాయ అధికారి వీరస్వామి



**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 11):** రైతు భీమా పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసా య అధికారి వీరస్వామి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 05 జూన్2025 నాటికి భూభారతి పోర్టల్ డిజిటల్ సంతకం చేసిన పట్టాదారు పాస్ బుక్ వచ్చిన రైతులు అర్హులని తెలిపారు. 18 నుండి 59 సంవత్సరాల వయస్సు ఉన్న అర్హులైన రైతులు ఆధార్ కార్డు, పట్టాదారు పాస్ బుక్, నామినీ ఆధార్ కార్డు, జిరాక్స్ లతో పాటు రైతు భీమా దరఖాస్తు ఫారంలను రైతు వేదికలో ఏఈవోలకు అందజేయాలని సూచించారు. నమోదు చేసుకున్న రైతులకు మాత్రమే ఈ భీమా వర్తిస్తుందని చెప్పారు.

# నవీన ఆదర్శలో రక్షాబంధన్



**కొడంగల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 11):** కొడంగల్ పట్టణంలోని నవీన ఆదర్శ ఉన్నత పాఠశాలలో సోమవారం రక్షాబంధన్ వేడుకలు జరుపుకున్నారు. విద్యార్థులు ఒకరికొకరు రాఖీలు కట్టుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పాఠశాల వ్యవస్థాపకుడు డి.వెంకటయ్య, ప్రిన్సిపాల్ డివీ.నరేశ్‌రాజ్ రక్షాబంధన్ విశిష్టతను విద్యార్థుల కు వివరించారు. అనురాగం, అప్యాయత, అన్నాచెల్లెళ్ల అనుబంధానికి రాఖీ ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సంతోష, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు కిషన్ నాయక్ జన్మదిన వేడుకలు



**వికారాబాద్, మేజర్ న్యూస్ (ఆగస్టు 11)ః** సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ పిఏసిఎస్ చైర్మన్, డిసిసిబి బ్యాంక్ డైరెక్టర్ నేనావత్ కిషన్ నాయక్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. సోమవారం వెంకటపూర్ తాండాలోని తన నివాసం వద్ద వేడుకలు జరిగాయి. ఆయన జన్మదిన వేడుకలకు వివిధ పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చిన జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మరి కొందరు నాయకులు కేక్ కట్ చేయించి శాలువాలతో సన్మానించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలకు వచ్చిన వారు బోజనాలను స్వీకరించారు.

# ప్రజా ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

## జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్


ఫిర్యాదులను స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అధికారులు

**వికారాబాద్‌జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఆగస్టు 11):** ప్రజా ఫిర్యాదు లను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికివచ్చిన ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. సోమవారము సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 84 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ కు విన్నవిస్తూ భూ సమస్యలు, ఇందిరమ్మ ఇల్లు, ఎలక్ట్రిసిటీ, గ్రామ పంచాయతి, విద్యా శాఖ, ఆసరా పెన్షన్ లకు సంబందించి ఫిర్యాదు లు సమర్పించారు. ప్రజా ఫిర్యాదులను సంబంధిత అధికారులు పెండింగ్ లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఫిర్యాదు దారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు. సిఎంఓ ప్రజావాణి కి జిల్లా పై వచ్చిన ప్రజా ఫిర్యాదు లను చెక్ చేసి దరఖాస్తు ఎ ప్రాసెస్‌లో ఉందో చెక్ చేసి ఆన్లైన్ అప్డేట్ చేయాలనీ ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు సూచించారు.కలెక్టర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ అధికారులు, సిబ్బంది అందరు సమయ పాలన పాటిస్తూ అటెండన్స్ తప్పనిసరిగా ఉండాలని, మిగతా అందరు అధికారులు కూడా అటెండన్స్ రిజిస్ట్రేషన్ చేయించు కోవాలని ఆదేశించారు. స్వాతంత్ర్య దినోత్సవానికి అధికారులు సమన్వయ ముతో ఘనంగా ఏర్పాట్లు చేయాలనీ ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి, ఆర్ డి ఓ వాసు చంద్ర, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఎ ఓ, సెక్షన్ సూపరింటెండెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

# వృత్తి విద్యా ఉపాధ్యాయులకు 12 నెలలు వేతనాలు అందించాలి

**▸▸ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినతి అందజేసిన కుర్మనీ కృష్ణ**



**కొడంగల్,దౌల్తాబాద్,** మేజర్ న్యూస్ (ఆగస్టు 11): వృత్తి విద్యా ఉపాధ్యాయు లకు 10 నెలలు మాత్రమే వేతనాలు వస్తున్నాయని, 12 నెలలు అందించాలని కొడంగల్ నియోజకవర్గంలోని పాఠశాల ల్లో పని చేస్తున్న వృత్తి విద్యా ఉపాధ్యాయులు కోరారు. ఈ విషయ ంపై రెండు రోజుల క్రితం హైదరాబాద్ లో సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి వినతి పత్రం అందించినట్లు తెలిపారు. ఇప్పటి వరకు సంవత్స రంలో 10 నెలలు మాత్రమే వేతనాలు అందుతున్నాయ న్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయుల మాదిరిగా తమకు 12 నెలలు వేతనాలు అందించాలని కోరారు. రాష్ట్రంలో 1200 మంది ఉపాధ్యా యులు పని చేస్తున్నారని వివరించారు. ఇందుకు సీఎం రేవంత్‌రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు దౌల్తాబాద్, గుండుమాల్, ఆరుట్ల, మహేశ్వరం, పరిగి, బొంరాస్‌పేట్ మండలాల్లోని వివిధ పాఠశాలల్లో వృత్తి విద్యా ఉపాధ్యాయులుగా పని చేస్తున్న కృష్ణ, మాధవ్, రాజావర్ధన్ రెడ్డి, ఇస్మాయిల్, వినోద, పండరీ తెలిపారు.

# ప్రజావాణి దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలి : కలెక్టర్ మను చౌదరి

**●జాప్యం లేకుండా సమస్యలు తీర్చాలని అధికారులకు ఆదేశం**



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్( ఆగస్టు 11) :** ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందజేసి, జాప్యం లేకుండా సత్వరమే పరిశీలించి పరిష్కరించాలని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్, అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా, విజయేందర్ రెడ్డితో కలిసి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి మొత్తం 71 దరఖాస్తులు స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎంతో వ్యయం, శ్రమ చేసి ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమానికి వస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. దరఖాస్తుల పరిశీలనలో ఎలాంటి జాప్యం ఉండకూడదని, తిరస్కరించాల్సిన దరఖాస్తుల విషయంలో తిరస్కరణకు గల కారణాలను తప్పనిసరిగా అర్జీదారులకు తెలియజేయాలని సూచించారు. అదేవిధంగా, స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.


ప్రజల నుంచి ప్రజావాణిలో వినతి పత్రాన్నిస్వీకరిస్తున్న.. కలెక్టర్ మను చౌదరి

# ఘనంగా మాలకట్ట మైసమ్మ దేవత బోనాలు



**కొందుర్గు,మేజర్ న్యూస్(ఆగస్టు11):** కొందుర్గు మండల కేంద్రంలో సోమవారం మాలకట్ట మైసమ్మ దేవత బోనాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాలకట్ట మైసమ్మ దేవాలయాన్ని మామిడి తోరణాలతో అందంగా అలంకరించారు. ఉదయం నుంచి దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. సాయంత్రం బోనాలతో మహిళలు పురవీధుల గుండా ఉరేగింపుగా బయలుదేరారు. బోనాలతో మాలకట్ట మైసమ్మ దేవాలయానికి చేరుకున్న మహిళలు, ప్రదిక్షలు చేసి, అమ్మవారికి నైవేధ్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి రాజేష్ పటేల్, పటేల్ వీరన్న, పటేల్ ప్రభులింగం, పటేల్ శ్రీశైలం, బద్రి, పటేల్ సురేందర్, బోయ జంగయ్య, పటేల్ చంద్రశేఖర్, సతీష్, రవి శంకర్, మల్లిఖా ర్జున్, బోయ చెన్నయ్య, నస్కంటి వెంకటయ్యలు పాల్గొన్నారు.

# బాధితుడికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును అందజేసిన : ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**గండిపేట్, మేజర్ న్యూస్ (ఆగస్టు 11)**

బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ కిస్మత్పూర్ బాబమ్మ కాలనీకి చెందిన రాజుకు 60 వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును అందజేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎంతోమంది పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మెరుగైన వైద్యం అందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ బుర్ర మహేందర్ గౌడ్ , నాయకులు గోకరి సురేష్ గౌడ్,సాగర్ గౌడ్, సంగారెడ్డి అస్లంబిన్ అబ్దుల్లా మహమ్మద్ కాజా తదితరులు పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్ ప్రభుత్వ వైద్య కళాశాలలో బోధన సిబ్బంది నియామకాలు : ప్రిన్సిపాల్ డాక్టర్. జి.మహా లక్ష్మీ

**● 18న వాక్-ఇన్ ఇంటర్వ్యూలు**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఆగస్టు 11):**
"అర్హులైన అభ్యర్థులు నిర్ణయించిన సమయానికి హాజరై, అవసరమైన సర్టిఫికేట్లు తీసుకురావాలి" అని కుత్బుల్లాపూర్ ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. జి.మహా లక్ష్మీ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు, కుత్బుల్లాపూర్‌లోని ప్రభుత్వ వైద్య కళాశాలలో బోధన మరియు వైద్య సిబ్బంది నియామకానికి వాక్-ఇన్ ఇంటర్వ్యూలు నిర్వహించబడనున్నాయి.ఈ నెల 18న ఉదయం 11.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు సువిధ హాస్పిటల్ పక్కన, ఈసిఐఎల్ ఎక్స్ రోడ్, కుషాయిగూడ, హైదరాబాద్‌లోని ప్రభుత్వ వైద్య కళాశాలలో ఇంటర్వ్యూలు జరుగుతాయి.

**భర్తీ చేయనున్న పోస్టులు:**
అసోసియేట్ ప్రొఫెసర్లు – 4, అసిస్టెంట్ ప్రొఫెసర్లు – 7,
ట్యూటర్లు – 5, సీనియర్ రెసిడెంట్లు – 7.
అర్హత కలిగిన అభ్యర్థులు "ప్రభుత్వ వైద్య కళాశాల కుత్బుల్లాపూర్ CDS A/c" పేరిట రూ.1,000/- రుసుము డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా చెల్లించి నమోదు చేసుకోవాలి. మరిన్ని వివరాలకు www.gmcqutbullapur.org వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు.

**సంప్రదించవలసిన వారు:**
డా. టి. నవ కళ్యాణి, వైస్ ప్రిన్సిపాల్
ఫో.నం. 98492 30566

# రామాలయం పూజల్లో పాల్గొన్న నరేందర్‌రెడ్డి



**మణికొండ, మేజర్ న్యూస్ (ఆగస్టు 11):** మనికొండ మున్సిపల్‌లోని చిత్రపురి కాలనీలో నిర్మిస్తున్నటువంటి రామాలయం మందిరానికి నూతన గడప నిర్మించడంతో మున్సిపల్ మాజీ చైర్మన్ నరేందర్‌రెడ్డి పాల్గొని కొబ్బరికాయ కొట్టి పూజలు నిర్వహించారు. అనంతరం చిత్రపురి కాలనీలో నూతనండా నిర్మిస్తున్న కమ్యూనిటి హాల్ పనులను పరిశీలించడం జరిగింది. పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో తేవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ నాయకులు బి. రవికాంత్‌రెడ్డి, సిద్దప్ప, బీరప్ప, శివరాంరెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# మేడ్చల్ యువతకు 'సువర్ణావకాశం'

● ఉపాధి కల్పన అధికారి యం. రాధిక

● 13న శామీర్పేట్‌లో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ కోర్సులపై అవగాహన సదస్సు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఆగస్టు 11):** జిల్లా యువత భవిష్యత్తును మలిచే అద్భుత అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఉపాధి కల్పన అధికారి యం. రాధిక పిలుపునిచ్చారు. మేడ్చల్ జిల్లా ప్రభుత్వ ఐటీఐలు శామీర్పేట్, అల్వాల్, మేడ్చల్‌లో ఏర్పాటు చేసిన అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ (ATC)లో ప్రవేశాల కోసం ఈ నెల 13వ తేదీ (బుధవారం) శామీర్పేట్ వార్డ్ కార్యాలయం వద్ద గాంధీ విగ్రహం పక్కన అవగాహన సదస్సు జరగనుంది. ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుంది.

**28 వరకు మాత్రమే అడ్మిషన్లు**

పదో తరగతి లేదా ఇంటర్ పాస్ అయిన, 01-08-2025 నాటికి 14 ఏళ్లు నిండిన యువతీ-యువకులు వాక్-ఇన్ అడ్మిషన్ల ద్వారా నేరుగా చేరవచ్చని రాధిక తెలిపారు. ఈ నెల 28వ తేదీ వరకు మాత్రమే అవకాశం ఉందని, సీట్లు పరిమితమని ఆమె స్పష్టం చేశారు.

**ప్రవేశం పొందే మార్గాలు:**

- http://iti.telangana.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకొని సీటు రాని వారికి మరో అవకాశం.
- సమీప ఏటీసీ లేదా ప్రభుత్వ ఐటీఐకి సర్టిఫికెట్లతో నేరుగా వెళ్లి సీటు పొందవచ్చు.

**ATCలో అందుబాటులో ఉన్న ఆధునిక కోర్సులు:**

అడ్వాన్స్ సీఎన్సీ మెషీనింగ్ టెక్నీషియన్, ఇండస్ట్రియల్ రోబోటిక్స్ మ్యానుఫ్యాక్చరింగ్ టెక్నీషియన్, ఇంజనీరింగ్ డిజైన్ టెక్నీషియన్, బేసిక్ డిజైనర్ అండ్ వర్చువల్ వెరిఫయర్, మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికిల్, మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ అండ్ ఆటోమేషన్.

**100% ఉద్యోగ భరోసా..**

పరిశ్రమల భాగస్వామ్యంతో ఏర్పాటు చేసిన అత్యాధునిక ల్యాబ్లలో శిక్షణ ఇస్తామని, కోర్సు పూర్తయ్యే సరికి ఉద్యోగ అవకాశాలు ఖాయం అని రాధిక తెలిపారు.



**వివరాలకు సంప్రదించవలసిన ఫోన్. నంబర్లు:** 81858 46115, 90307 22464, 738 68 09422, 98664 65024.

# హైదరాబాద్ పబ్లిక్ స్కూల్స్‌కి మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా ఎస్సీ విద్యార్థుల ఎంపిక



విద్యార్థుల ఎంపికకై.. డ్రా తీస్తున్న చిత్రం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఆగస్టు 11):** మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోని షెడ్యూల్డ్ కులాలకు చెందిన ప్రతిభావంతులైన విద్యార్థిని-విద్యార్థులకు నాణ్యమైన విద్యా అవకాశాలను అందించేందుకు, 2025-26 విద్యా సంవత్సరానికి హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ రామంతాపూర్ మరియు బేగంపేట్ బ్రాంచ్‌లలో ఉచిత ప్రవేశాల కోసం జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం లక్కీ డ్రా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాధికా గుప్తా, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి

## లక్కీడ్రా ద్వారా రామంతాపూర్, బేగంపేట్ బ్రాంచ్‌లకు అభ్యర్థుల ఎంపిక

అధికారి జి. వినోద్ కుమార్ పాల్గొని, పారదర్శకంగా డ్రా ప్రక్రియను నిర్వహించా రు. ఎంపికైన విద్యార్థుల కు అడ్మిషన్‌కు సంబంధించిన పూర్తి వివరాలు, అవసరమైన ధ్రువపత్రాలు సమర్పించాల్సిన తేదీలను అక్కడికక్కడే అధికారుల ద్వారా తెలియజేశారు.డ్రా ఫలితాల ప్రకారం, రామంతాపూర్ బ్రాంచ్‌లో గదా సహశ్రీ ఎంపిక కాగా, తలారి పరమేశ్వర్ వెయిటింగ్ లిస్ట్‌లో చోటు దక్కించుకున్నారు. బేగంపేట్ బ్రాంచ్‌లో డోల్ జయ సూర్య, చింతల నిహాల్ ఎంపికయ్యారు. వీరి పేర్లు కూడా వెయిటింగ్ లిస్ట్‌లో నమోదు చేయబడ్డాయి. అధికారులు, ఎంపికైన విద్యార్థులు సమయానికి అవసరమైన ఒరిజినల్ సర్టిఫికెట్లు, కుల ధ్రువపత్రాలు, జనన సర్టిఫికేట్, ట్రాన్స్ఫర్ సర్టిఫికేట్ తదితర పత్రాలను సమర్పించాలని సూచించారు. వెయిటింగ్ లిస్ట్‌లో ఉన్నవారు, ఖాళీలు ఏర్పడిన సందర్భంలోనే ప్రవేశం పొందుతారని తెలిపారు.

# స్వచ్ఛంద సంస్థ సేవలు విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి..

## ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుందర్ రాజ్

**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 11):** స్వచ్ఛంద సంస్థ సేవలు విద్యార్థుల సద్వినియోగం చేసుకోవాలని కుల్కచర్ల ఆశ్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుందర్ రాజ్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ఆశ్రమ పాఠశాలలో బాయ్స్ ఫర్ చేంజ్ ఫైర్ ప్లేస్ పేరుతో స్వచ్ఛంద సంస్థ 10 రోజుల పాటు బాలుర కోసం కూడా ప్రత్యేక శిబిరాలను నిర్వహిస్తూ,జీవన నైపుణ్యాలు మరియు లింగ సమానతపై అవగాహన పెంచడంపై దృష్టిసారించిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుందర్ రాజ్ అన్నారు. బాల్యంలో సరైన మార్గదర్శనం లేకపోతే,వారు పురుషులుగా ఎదిగిన తర్వాత అనేక సమస్యలను ఎదుర్కొనాల్సి వస్తుందని ఈ సంస్థ భావిస్తోంది. అందుకే,ప్రతీ సంవత్సరం



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు

బాలుర కోసం రెండు ప్రత్యేక శిబిరాలు నిర్వహించబడుతున్నాయి. ఇప్పటివరకు దేశవ్యాప్తంగా 2.7 లక్షల మంది విద్యార్థులు ఈ శిబిరాల ప్రయోజనాన్ని పొందినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను అదే విధంగా సమాజంలో సమయానికి తగ్గట్టుగా నడుచుకునే విధంగా ఈ సంస్థ ద్వారా ప్రేరణ కల్పిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ కోఆర్డినేటర్ జే.కార్తిక్ రమణ సాయి, కౌన్సిలర్లు రిత్విక్ చరణ్, హర్ష్ పటేల్, ప్రణీత్ పాల్, సంజయ్ రెడ్డి పాఠశాల ఉపాధ్యాయులు రాజేందర్ రాథోడ్, గోపాల్, సతీష్, రమేష్, రాములు, రాజు, నర్సింహులు, శ్రీకాంత్, వంశీ కృష్ణ, వెంకటయ్య, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## తాండూరు జిల్లా ఆసుపత్రిలో మరికొన్ని నూతన డయాలిసిస్ మీషన్లు అందుబాటులోకి..

● కొత్తగా ఐదు మీషన్లు ప్రారంభం

● డయాలసిస్ కిడ్నీ పేసెంట్స్ సద్వినియోగం చేసుకోవాలి



కొత్తగా ప్రారంభం చేసిన దృశ్యం

**తాండూరు మేజర్ న్యూస్ (ఆగస్టు11):** తాండూరు జిల్లా ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ రాష్ట్ర జనరల్ మేనేజర్ డాక్టర్ రాం బాబు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ అధికారి శ్రీనివాస్,ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ సునీత ఉమ్మడి రంగారెడ్డి ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ సతీష్ రెడ్డి వికారాబాద్ జిల్లా ఆరోగ్యశ్రీ ఇంచార్జ్ టీం లీడర్ వీరేశంతో కలసి సోమవారం ప్రారంభించారు,ప్రస్తుతం ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలోని డయాలసిస్ సెంటర్‌లో సుమారు 60 మందికి పైగా డయాలసిస్ సేవలను పొందతుందున్నారు. సేవలకు సరిపడా మిషన్ల లేకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దీంతో ప్రభుత్వం జిల్లా ఆసుపత్రికి కొత్తగా 5 మిషన్లను మంజూరు చేసింది. వీటితోపాటు 30 మంది డయాలసిస్ కిడ్నీ పేషెంట్లు లబ్ధి పొందగలరు, ఆరోగ్యశ్రీ సేవల కోసం ఫోన్ నెంబర్ సంప్రదించవచ్చు 9492913384 తెలంగాణ డయాలసిస్ అపెక్స్ మేనేజర్ కిషన్, కిషోర్ కుమార్ క్లినికల్ మేనేజర్ ఆరోగ్య మిత్రలు తదితరులు పాల్గొన్నారు.

## దోమ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం



**దోమ, మేజర్‌న్యూస్ (ఆగస్టు 11):** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దోమలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేశారు. దోమ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ రజిత మాట్లాడుతూ విద్యార్థులు తప్పకుండా ఈ మాత్రలు ఆరు నెలలకు ఒకసారి వేసుకోవాలని వీటివల్ల శరీరంలో ఉన్న నులిపురుగులు మలవిసర్జన ద్వారా బయటకు వెళ్లిపోతాయని తద్వారా విద్యార్థుల శారీరక మానసిక పెరుగుదల జరుగుతుందని ఆరోగ్యంగా ఉంటారని తెలియజేశారు. ఎంపీడీవో గ్యామా మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థుల అవసరాలను గుర్తించి ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ వ్యవ హారికంలో మాపిల్లలకు నట్టలు పడ్డాయని తల్లిదండ్రులు తరచుగా డాక్టర్ల వద్దకు తీసు కెళ్తుంటారని అలాంటి అవసరం లేకుండానే ప్రభుత్వం వారు పాఠశాల విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలుసరపర చేయడం చాలా సంతోషం అని అన్నారు. విద్యార్థులు ఈ మాత్రలను నమిలి మింగాలని తెలియజేశారు. వీటివల్ల ఎలాంటి దుష్పరిణామాలు జరగవని చెప్పారు. ఈరోజు బడికి రాని విద్యార్థులకు 18 వ తారీకు నాడు మాత్రలు వేస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి వెంకట్, డిప్యూటీ తహసిల్దార్ నరసింహులు, హెచ్.ఇ.ఓ.ప్రభు లింగం, వైద్య సిబ్బంది, ఉపాధ్యాయ బృందం, అంగన్‌వాడీలు, ఆశాలు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయాలి

### జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు ఆచారి







ఆమనగల్లు మేజర్ న్యూస్ (ఆగస్టు 11) : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 6 గ్యారంటీలతోపాటు వృద్ధాప్య, వితంతు, వికలాంగుల పెన్షన్లను పెంచాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఆమనగల్లు తహసిల్దార్ కార్యాలయం ముందు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని గాంధీ చౌరస్తా నుంచి జాతీయ రహదారి గుండా బిజెపి నాయకులు, కార్యకర్తల తో కలిసి పట్టణంలోభారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి మాట్లాడుతూ కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పట్టణ ప్రజలు ఓట్లు వేయలేదని వివక్ష చూపిస్తున్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల స్థల వివాదం ఆరు నెలల్లో పరిష్కరిస్తామని హామీ ఇచ్చి ఎందుకు పరిష్కరించడం లేదని ఆచారి ఎమ్మెల్యేను ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. బడుగు బలహీన వర్గాల ప్రజలకు దివ్యాంగులకు పెన్షన్లను పెంచుతామని ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పడం జరిగింది వితంతువులకు వృద్ధులకు ఒంటరి మహిళలకు రూ 2, వేల నుండి రూ 4, వేలకు పెంచుతామని అదేవిధంగా దివ్యాంగులకు రూ 4, వేల నుండి రూ 6, వేలకు పెంచుతామని మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు రూ. 2500 ఆడపిల్లల పెళ్లిలకు తులం బంగారం, రైతు భరోసా ఎకరానికి రూ 15000 వేల నుంచి 12000 కుదించి కొందరికే రైతు భరోసా ఇస్తున్నారు. ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ 50 శాతం మందికి చేశారు. మిగతా 50 శాతం మందికి చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమకారులకు రూ 25000 పెన్షన్ ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని అనేక హామీలు చెప్పి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆయన దుయ్యబట్టారు. ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ దారులకు తక్షణమే పెన్షన్ పెంచాలని ఆమనగల్లు తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టినట్లు తెలిపారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ లలితకు కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్లు మాజీ జెడ్పిటిసి కండె హరి ప్రసాద్, కల్వకుర్తి తాలూకా కో ఇన్చార్జ్ గోరేటి నరసింహ, మాజీ మున్సిపల్ చైర్మన్ రాంపాల్ నాయక్, మాజీ సెన్సార్ బోర్డు మెంబర్ తిప్పిరెడ్డి రామిరెడ్డి,జిల్లా కౌన్సిల్ సభ్యులు సింగం సీనయ్య, మాజీ కౌన్సిలర్ చెక్కల లక్ష్మణ్, బిజెపి జిల్లా నాయకులు ముక్తాల వెంకటయ్య, గుంపెని శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి జిల్లా కిసాన్ మోర్చా నాయకులు పునుగోటి లక్ష్మణరావు, జిల్లా బిజెపి నాయకులు తిప్పిరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, ఆకటి మల్లేష్, జిల్లా బిజెపి నాయకులు రవి రాథోడ్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శులు సిటిగోరు సీతారామారావు, కోనాపూర్ జగన్, మాజీ కౌన్సిలర్ చెన్నకేశవులు, దివ్య శ్రీకాంత్ సింగ్ గోరేటి జ్యోతి నరసింహ, బైకని యాదమ్మ శ్రీశైలం యాదవ్, దుడ్డు కృష్ణ యాదవ్, విజయ్ కృష్ణ, కృష్ణ నాయక్,రాములు నాయక్, కోనాపూర్ రమేష్ గౌడ్,మాజీ ఉపసర్పంచ్ భగవాన్ రెడ్డి, గోజే ఆనంద్, గజ్జె కేశవులు, బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# బండలేమూర్‌లో బీజేపీ, టిడిపి జెండా దిమ్మె ధ్వంసం

### పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందించిన ఇరు పార్టీల నాయకులు





మంచాల, మేజర్ న్యూస్ (ఆగస్టు 11) : మండలంలోని బండలేమూర్ గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవనం నిర్మాణం పేరుతో ఆదివారం బీజేపీ, టిడిపి పార్టీల జెండా దిమ్మెలను ధ్వంసం చేయడం దుర్మార్గమని ఇరు పార్టీల నాయకులు పంచాయతీ కార్యదర్శిపై మండిపడ్డారు. విషయం తెలుసుకున్న ఇరు పార్టీల నాయకులు సోమవారం గ్రామానికి చేరుకొని జెండా దిమ్మెలు ధ్వంసం చేసిన స్థలాన్ని పరిశీలించారు. అనంతరం జెండా దిమ్మెల ధ్వంసంపై పంచాయతీ కార్యదర్శిని నిలదీశారు. కార్యదర్శి స్పందిస్తూ రెండు వారాల్లో ధ్వంసం చేసిన జెండా దిమ్మెలను యధావిధిగా పునర్నిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోగిరెడ్డి లచ్చిరెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వింజమూరి వెంకట్ రెడ్డి, జిల్లా నాయకులు మాజీ వైస్ ఎంపీపీ దన్నే భాషయ్య, మండల అధ్యక్షులు నూకం రాజు ముదిరాజ్, టీడీపీ నియోజకవర్గ మాజీ ఇంచార్జీ చింతకింది చక్రపాణి, జక్క రాంరెడ్డి, వంగల కృష్ణ, టిడిపి మండల అధ్యక్షులు కొంగర వెంకట్ రెడ్డి , నాయకులు కంటేకర్ లక్ష్మణ్‌జీ, ఏరుకొండ భద్రయ్య, అజీమ్ గ్రామ అధ్యక్షుడు శ్రీరాం హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు వరం

### -లబ్ధిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఏఎమ్ సి మాజీ చైర్మన్ భట్టు కిషన్ రెడ్డి





మాడ్గుల, మేజర్ న్యూస్ ( ఆగస్టు 11): ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలుచేస్తున్న ముఖ్యమంత్రి సహాయనిధి ఆపదలో ఉన్న నిరుపేదలకు వరం లాంటిదని మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఏఎమ్ సి మాజీ చైర్మన్ భట్టు కిషన్ రెడ్డి అన్నారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో నియోజకవర్గ వ్యాప్తంగా వేలాది మంది పేదలకు ప్రభుత్వం ద్వారా లక్షల రూపాయల నిధులు మంజూరు చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు మండల పరిధిలోని కొల్కులపల్లికి చెందిన ఉడుతల జంగయ్య కు ఎమ్మెల్యే కసిరెడ్డి సహకారంతో ప్రభుత్వం మంజూరు చేసిన 60వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును సోమవారం బాధితుడు జంగయ్య తల్లి సుమతమ్మకు కాంగ్రెస్ నాయకులు కొత్త మల్లయ్య గౌడ్, పల్లె శ్రీను గౌడ్ లతో కలిసి ఏఎమ్ సి మాజీ చైర్మన్ అందజేశారు. అదే విధంగా మాడ్గులకు చెందిన చిక్కుడు మహేష్ కు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో ప్రభుత్వం మంజూరు చేసిన 30 వేల 500 రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును మాడ్గుల మాజీ ఉపసర్పంచ్ అన్నెపాక ( మిద్దె) రాములుతో కలిసి ఏఎమ్ సి మాజీ చైర్మన్ కిషన్ రెడ్డి బాధిత కుటుంబీకులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపద కాలంలో అత్యవసర వైద్యం పొందిన నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆదుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల లబ్ధిదారులు, నాయకులు పాల్గొన్నారు

# నులి పురుగుల నివారణకు అల్బెండజోల్ మాత్రలు తప్పనిసరి

### ఎంపీడీవో సరిత, మండల వైద్యాధికారి హుమేరా సుల్తానా




కందుకూరు, మేజర్‌న్యూస్ (ఆగస్టు11): చిన్నారుల ఎదుగుదలకు నులిపురుగుల మాత్రలు తప్పనిసరిగా వేయించాలని ఎంపీడీవో సరిత, మండల వైద్యాధికారి హుమేరా సుల్తానాలు అన్నారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా సోమవారం కందుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో బాలికలకు నులిపురుగుల నివారణ మాత్రలు వేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... కడుపులో నులి పురుగులతో పిల్లలు అనేక అనారోగ్య సమస్యలతో బాధడుతుంటారన్నారు. వారి శారీరక, మానసిక, ఎదుగుదలపై నులిపురుగులు తీవ్ర ప్రభావాన్ని చూపుతాయని, అందుచేత పిల్లలకు నులిపురుగుల నివారణ మాత్రలు వేయాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిఫల్ భార్గవి, డాక్టర్ వాజీదా బేగం, సీహెచ్‌వో రఫిక్, డిపిఎమ్‌వో సుదర్శన్, సూపర్‌వైజర్ రఘు, అర్చన, ఆశ, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులకు రాఖీలు కట్టిన విద్యార్థులు




కొందుర్గు, మేజర్ న్యూస్(ఆగస్టు11): మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో సోమవారం విద్యార్థులు పోలీసులకు రాఖీలు కట్టారు. రాఖీ పండుగ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎస్సైలు రవీందర్ నాయక్, జి బాలస్వామి, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, కానిస్టేబుల్ రాజేశ్వరిలకు విద్యార్థులు రాఖీలను కట్టారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ఎదగాలని అన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రవీణ్, ప్రశాంత్, శేఖర్, పోలీసులు పాల్గొన్నారు.

### విద్యార్థులు తప్పని సరిగా నులిపురుగుల నివారణ మాత్రలు వేసుకోవాలి

### - మండల వైద్యాధికారిణి డాక్టర్ అమృతాజోసఫ్




కొందుర్గు, మేజర్ న్యూస్(ఆగస్టు11): విద్యార్థులందరూ తప్పని సరిగా నులిపురుగు నివారణ మాత్రలు అల్బెండజోల్ వేసుకోవాలని మండల వైద్యాధికారిణి డాక్టర్ అమృతాజోసఫ్ కోరారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విద్యార్థులకు నులిపురుగు నివారణ కోసం అల్బెండజోల్ మాత్రలను వేశారు. ఒక సంవత్సరం నుంచి 19 సంవత్సరంలోపు వారందరూ అల్బెండజోల్ మాత్రలను వేసుకోవాలని, తద్వారా నులిపురుగుల నివారణ జరుగుతుందని అన్నారు. కొందుర్గు మండలానికి 14వేల మాత్రలను వేయాలనే లక్ష్యం ఉండగా, 13,449 మాత్రలను వేయడం జరిగిందని, దీంతో 98.9 లక్ష్యం నెరవేరిందని, మిగితా వారికి కూడా మాత్రలను వేయనున్నట్లు వైద్య సిబ్బంది తెలిపారు. కార్యక్రమంలో లూదియా, రాఘవులు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లంపేట, ముడుచింతలపల్లి, అలియాబాద్ మున్సిపల్ కార్మికుల జీతాల బకాయిలపై.. సీఐటియు ధర్నా

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(ఆగస్టు,11):** ఎల్లంపేట, ముడుచింతలపల్లి, అలియాబాద్ మున్సిపల్ కార్మికుల రెండు నెలల జీతాలు ఇంకా చెల్లించలేదని సీఐటియు మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎన్. శ్రీనివాస్ పేర్కొన్నారు. అలాగే, విలీనమైన గ్రామపంచాయతీ కార్మికులకు మూడు నెలల వేతనాలు బకాయిలుగా ఉన్నాయని తెలిపారు. ఈ విషయంపై సీఐటియు ఆధ్వర్యంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్. శ్రీనివాస్ మాట్లాడుతూ, కొత్తగా ఏర్పడిన మున్సిపలిటీలలో పనిచేస్తున్న కార్మికులకు రెండు నెలల జీతాలు ఇప్పటికీ అందలేదని, విలీనమైన గ్రామపంచాయతీ కార్మికులకు మూడు నెలల వేతనాలు బకాయిగా ఉన్నందున మొత్తం ఐదు నెలల జీతాలు ఇవ్వకుండానే వారు ఎలా జీవించాలనేది ప్రశ్నించారు. ధర్నా సమయంలో ప్రజావాణి వద్ద అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తాను కలసి ఈ వారంలో మున్సిపల్ జీతాలు చెల్లిస్తామని, గ్రామపంచాయతీ వేతనాలు కూడా త్వరలో అందజేస్తామని హామీ పొందారు. సీఐటియు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కోశాధికారి ఉన్నికృష్ణ రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల జీతాలు చెల్లించకపోవడం సరైనదని కాదని హెచ్చరించారు. ఇలాగే ఉంటే పోరాటం తీవ్రత పెరుగుతుందని చెప్పారు. ఎన్నికల మేనిఫెస్టోలో మున్సిపల్ కార్మికులకు నెలకు 18,000 రూపాయల జీతాలు ఇచ్చేందుకు హామీ ఇచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇప్పటికీ కార్మికుల హక్కులను కాల రాస్తోందన్నారు.






వెంటనే జీతాలు పెంచాలని డిమాండ్ చేశారు. ధర్నాలో మున్సిపల్ నాయకులు ప్రశాంత్, బిక్షపతి, మల్లయ్య, శీను, అలాగే కార్మికుడు బాల్కొండ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా హర్ ఘర్ తీరంగా...

**కీసర, మేజర్ న్యూస్, (ఆగస్టు 11) :** నాగారం మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షులు కొండబోయిన నాగరాజ్ యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం నాగారంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో బీజేపీ కార్యకర్తలు, పలు కాలనీ అసోసియేషన్ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని, **"భారత్ మాతా కి జై"** నినాదాలతో ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన బీజేపీ జిల్లా అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్ మాట్లాడుతూ "సైనికుల త్యాగాలను ఎల్లప్పుడూ గుర్తుచేసుకుంటూ, వారికి అన్ని విధాలా మద్దతు తెలపడం మన కర్తవ్యం. ప్రతి భారతీయుడిలో దేశభక్తి, ఐక్యతా భావం పెంపొందించేందుకు నరేంద్ర మోడీ ప్రభుత్వం కృషి చేస్తోంది. ప్రతి పౌరుడు ఈ స్వాతంత్ర్య దినోత్సవం రోజున తన ఇంటి పైభాగంలో త్రివర్ణ పతాకాన్ని ఎగరవేయాలి," అని సూచించారు.

మరో ముఖ్య అతిథి, మాజీ మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి గారు మాట్లాడుతూ "భారత దేశం ప్రపంచంలో నాలుగో స్థానానికి ఎదగడం గర్వకారణం. త్వరలోనే మన దేశం విశ్వగురు స్థానాన్ని సాధిస్తుంది. దీనికి ప్రధాన కారణం ప్రధాని నరేంద్ర మోడీ కృషి, దృఢసంకల్పం. ఈరోజు భారత్ ప్రపంచంలో ముందంజలో నిలిచింది. సైనికుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ, ప్రతి భారతీయుడు స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఉత్సాహంగా జరుపుకోవాలి. దేశ సార్వభౌమత్యాన్ని కాపాడడం మనందరి బాధ్యత," అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గం కంటెస్టెంట్ ఎమ్మెల్యే ఏనుగు సుదర్శన్ రెడ్డి, బోగారం మాజీ ఎంపిటిసి సింగిరెడ్డి వెంకటరెడ్డి, మాజీ జెడ్పిటిసి మునిగంటి సురేష్,




జిల్లా కార్యదర్శి గణపురం శ్యామ్ సుందర్ శర్మ, మాజీ కౌన్సిలర్ బిజ్జా శ్రీనివాస్ గౌడ్ మరియు జిల్లా మున్సిపాలిటీ పదాధికారులు నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.



# పరిగి సర్కిల్ కార్యాలయాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి...



జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డికి స్వాగతం పలుకుతున్న డీఎస్పీ శ్రీనివాస్.




రికార్డులను పరిశీలిస్తున్న ఎస్పీ నారాయణ రెడ్డి.

**పరిగి. మేజర్ న్యూస్ (ఆగస్ట్ 11):** వార్షిక తనిఖీలో భాగంగా సోమవారం పరిగి సర్కిల్ కార్యాలయాన్ని వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో రికార్డులను, పాలు ఫైళ్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పరిగి డీఎస్పీ శ్రీనివాస్, సిఐ యస్. శ్రీనివాస్ రెడ్డి, సర్కిల్ కి చెందిన ఎస్సైలు బి. మోహన్ క్రిష్ణ, పోలీస్ స్టేషన్, సి. హెచ్. భరత్ కుమార్ రెడ్డి, రమేశ్, వి. వసంత్ జాదవ్‌లు ఉన్నారు.



గౌరవ వందనం స్వీకరిస్తున్న ఎస్పీ నారాయణ రెడ్డి.

# ఔటర్ రింగ్ రోడ్ పై ఘోర రోడ్డు ప్రమాదం, ప్రమాదంలో ముగ్గురు మృతి

- మేడ్చల్ జిల్లా : కీసర పోలీస్ స్టేషన్ పరిధి

ఔటర్ రింగ్ రోడ్ పై ఘోర ప్రమాదం





ఔటర్ పై పనిచేస్తున్న శానిటేషన్ వర్కర్స్‌ని ఢీ కొట్టిన టాటా ఇంట్రా వాహనం, ఔటర్ సిబ్బం ది ముగ్గురు అక్కడికక్కడే మృతి. మృతులు ఒరిస్సా ప్రాంతానికి చెందిన నారాయణ 28 సం", చెక్మోహన్ 24 సం", జైరామ్ 32 సం"ల గుర్తింపు, సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నా రు. గాజువాక నుండి సెల్ ఫోన్ టవర్ సామగ్రి తో మేడ్చల్ వస్తున్న టాటా ఇంట్రా వాహనం డ్రైవర్ గణేష్ మద్యం మత్తులో వాహనం నడపడంతో ప్రమాదం జరిగినట్లు గుర్తించిన పోలీసులు..

**పోలీసుల అదుపులో నిందితుడు డ్రైవర్ గణేష్..**

ఘట్కేసర్ నుండి షామీర్పేట్ వైపు వెళ్తుండగా జరిగిన ప్రమాదంలో ముగ్గురు ఒరిస్సా ప్రాంతానికి చెందిన కూలీలు అక్కడికక్కడే మృతి.